
సోమవారం 20 అక్టోబర్ 2025
https://www.telugudesam.org




# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



## రాష్ట్ర ప్రజలకు సీఎం దీపావళి శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్/ దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే -పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినమైన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ.. "లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడనే రాక్షసుడిని శ్రీకృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారదోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని.. రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఇక ఏఐ అడ్రెస్ ఏపీ

- టెక్ ఇండస్ట్రీ రాకతో రాష్ట్ర స్వరూపమే మారనుంది
- గూగుల్ రాకపై మూర్ఖుల విమర్శలు పట్టించుకోం
- జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా
- రాష్ట్రాన్ని పీడించిన రాక్షసుడిని ప్రజలు ఓటుతో తరిమేశారు
- ఇక వైకుంఠపాళి వద్దు.. సుస్థిర పాలనతోనే అభివృద్ధి
- 'పున్నమిఘాట్' వేడుకల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన



3

*విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూర్ఖులు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటివారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటువల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి ఇదే కావడం ఏపీకి గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధివల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడినుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు.*

## పాలసీ మేకింగ్‌పైనా ఫోకస్

- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి విశాఖ సీఐఐ సదస్సు వేదిక
- ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం
- 14,15న విశాఖలో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం సమీక్ష

2



## అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం



5

- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అండగా నిలిచిన ఎన్ఆర్ఐలు
- ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కేంద్ర సహకారం వల్ల రాష్ట్రానికి గూగుల్ సిటీ
- ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్

## ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో పెట్టుబడులకు సహకరించండి

- ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో ఏపీని చేర్చండి
- ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కే తో భేటీలో మంత్రి లోకేష్ వినతి

6





## వైకాపాది రాక్షస మనస్తత్వం

- వ్యక్తిగత వైరాలకు కులరంగు నీచం
- కులాల కుంపట్లు రాజేయడం రాజకీయ దిగజారుడుతనం
- ప్రజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మారలేదు
- మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం

8

## లక్ష్మీనాయుడి హత్యకు.. ఆర్థిక లావాదేవీలే కారణం



9

- కులం రంగు పులమొద్దు
- నిందితులను కఠినంగా శిక్షిస్తాం
- హోంమంత్రి అనిత స్పష్టీకరణ
- సీఎం ఆదేశాలతో బాధిత కుటుంబానికి మంత్రులు అనిత, నారాయణ పరామర్శ
- ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందిస్తామన్న మంత్రులు
- బాధిత కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

# పాలసీ మేకింగ్‌పైనా ఫోకస్

- నాలెడ్జ్ షేరింగ్, మేధోమథనానికి విశాఖ సీఐఐ సదస్సు వేదిక
- ఏపీని ఏఐకి చిరునామాగా మారుద్దాం
- 14, 15న విశాఖలో భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్య రథం): ఈ ఏడాది నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో పెట్టుబడులతోపాటు పాజిటివ్ పాలసీ మేకింగ్‌పైనా చర్చ జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయపడ్డారు. కేవలం పెట్టుబడులు, ఒప్పందాలకే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్, వివిధ అంశాలపై మేధోమథనం జరిగేలా కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ భాగస్వామ్య సదస్సు నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. సమీక్షకు పరిశ్రమల మంత్రి టీజీ భరత్, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఈడీబీ అధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా భారత పరిశ్రమల సమాఖ్య డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, సీఐఐ ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సులో దావోస్ తరహాలోనే పెట్టుబడిదారులు, పాలసీమేకర్ల మధ్య చర్చలు జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పెట్టుబడులు, ఎంఓయూలకు మాత్రమే పరిమితం కాకుండా నాలెడ్జ్ షేరింగ్ కోసం కూడా ప్లీనరీ సెషన్స్, బ్రేకవుట్ సెషన్సు నిర్వహించాలని సూచించారు. అంశాలవారీగా చేపట్టే సెషన్లలో విధానాలపై మేధోమథనం జరిగితే పరిశ్రమలకు, ప్రభుత్వానికి, ప్రజలకు మేలు జరుగుతుందని సీఎం స్పష్టం చేశారు. ఏఐ ఫర్ గుడ్, సెమీ కండక్టర్స్, ఆరోగ్యరంగం, ఇన్నోవేషన్, ఆర్ అండ్ డీ, స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్ టెక్‌లాంటి అంశాలపై సదస్సులో చర్చించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, చైన్ లింకేజ్‌తోపాటు నాణ్యమైన ఉత్పత్తుల తయారీలాంటి అంశాలపై చర్చించాలన్నారు. లాజిస్టిక్స్ రంగంలో రహదారులు, అంతర్గత జలరవాణా, వేర్‌హౌస్, కోల్డ్ స్టోరేజీలు లాంటి అంశాలతో పాటు అగ్రిటెక్, రేర్ ఎర్త్ మినరల్స్‌లో విలువ జోడింపు, స్వచ్ఛ ఆంధ్రా, సర్క్యులర్ ఎకానమీ, పీ-4లాంటి అంశాలపై కూడా చర్చించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.


**అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా సదస్సు**

పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వ పాలసీలే కీలకమవుతాయని, ప్రస్తుతం ఏపీలో అమలు చేస్తోన్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా గూగుల్‌లాంటి దిగ్గజ ఐటీ కంపెనీలు ఏపీలో భారీ పెట్టుబడులతో ముందుకు వచ్చాయని సీఎం అన్నారు. 15 బిలియన్ డాలర్ల అతిపెద్ద పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో డేటా ఏఐ హబ్ ఏర్పాటు చేస్తోందన్నారు. గూగుల్ రాకతో విశాఖ హ్యాపెనింగ్ సిటీగా మారిందన్నారు. సానుకూల విధానాలతోనే వాణిజ్యం, పరిశ్రమలు పెట్టుబడులతో ముందుకొచ్చే అవకాశం ఉందన్నారు. అప్పుడే సంపద సృష్టికి ఆస్కారం కలుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. పరిశ్రమలకు అవసరమైన మానవ వనరుల నైపుణ్యం నిరంతర ప్రక్రియగా ముందుకుసాగాలన్నారు.

మానవ వనరులే మనకు ఉన్న అతిపెద్ద మూలధనమని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. వీటన్నిటిపైనా భాగస్వామ్య సదస్సులో చర్చ జరగాలని సీఎం పేర్కొన్నారు. విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు హాజరయ్యే వారికి హోంస్టేలో వసతి కల్పించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. దేశ విదేశీ కంపెనీల ప్రతినిధులతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన సీఎంలు, మంత్రులను, నిపుణులను కూడా సదస్సుకు ఆహ్వానించాలని సీఎం స్పష్టం చేశారు. జాతీయ స్థాయిలో ఉన్న విశ్వవిద్యాలయాలు, ప్రముఖ విద్యాసంస్థలు కూడా హాజరయ్యేలా చూడాలన్నారు. దేశ ప్రయోజనాలు ఆశించి అంతర్జాతీయస్థాయి కార్యక్రమంగా ఈ భాగస్వామ్య సదస్సును ఏపీ నిర్వహిస్తుందని సీఎం స్పష్టం చేశారు. సదస్సులో చర్చించాల్సిన వివిధ అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌లాంటి కార్యక్రమాలు కూడా అనుసంధానించాలని ముఖ్యమంత్రి అన్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఏఐ తరహాలో ఏపీ టూ ఏఐ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం సూచించారు. భాగస్వామ్య సదస్సులో ఏపీలో వనరులు, పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రజంటేషన్ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఎకనామిక్ కారిడార్లు, పారిశ్రామిక క్లస్టర్లు, అమరావతి బ్లూ గ్రీన్ కేపిటల్, వాటర్ సెక్యూరిటీ, ఫ్యూచరిస్టిక్ వర్క్ ఫోర్స్, సుపరిపాలనలో టెక్నాలజీ అనుసంధానంలాంటి అంశాలను ప్రస్తావించాలని పేర్కొన్నారు. 21వ శతాబ్దం భారత్‌దేనన్న విధానంలో ప్రజంటేషన్ ఉండాలని సీఎం దిశానిర్దేశం చేశారు.

## తితిదేలో వైసీపీ కోర్టులను నిరోధించండి

**- ముఖ్యమంత్రికి ఉద్యోగ సంఘాల నేతల వినతి**



తిరుపతి (చైతన్య రథం): తితిదేలో వైకాపా కోవర్టులను నిరోధించాలని, పరకామణిలో దోషులను శిక్షించాలని, శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలువురు దేవస్థానం ఉద్యోగ సంఘాల నేతలు సీఎం చంద్రబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. తితిదే సర్వీస్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ చైర్మన్ జేవీ నరసింహమూర్తి, టీఎన్‌టీయూసీ అనుబంధ సంస్థ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బాలాజీ తదితరులు అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. పరకామణిలో గత రెండేళ్లుగా ఒక ప్రయివేట్ కాంట్రాక్టర్ శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారని, తితిదేకి నష్టం వాటిల్లే రీతిలో అతని చర్యలున్నాయని ఫిర్యాదు చేశారు. భూమన కరుణాకర్‌రెడ్డికి అనుకూలంగా కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తెదేపా సానుభూతిపరులుగా ఉన్నవారికి బదిలీల అంశంలో న్యాయం జరగటం లేదంటూ విన్నవించారు. లైసెన్సు పోర్టర్లకు కోర్టునుంచి ఆదేశాలు వచ్చినా ఇంతవరకు అమలుకు నోచుకోలేదని, దేవస్థానం ఉద్యోగుల ప్రమోషన్లకు సంబంధించిన సమస్యలు త్వరగా పరిష్కరించాలని, ప్రస్తుతం శాశ్వత ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న వారికి సర్వీసు రిజిస్టర్లలో లోపాలను సరిచేయాలని, టీఎన్టీయూసీకి గతంలో ఉన్న విధంగానే తితిదే ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్యాలయాన్ని కేటాయించాలని విన్నవించారు. ఉద్యోగ సంఘాల నేతల వినతులపై.. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని, ఉద్యోగుల సమస్యలపై ఉన్నతాధికారులతో, పాలక మండలితో చర్చించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

## మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్య రథం): జమియత్ ఉలేమా ఏ హింద్ ఉమ్మడి ఏపీ అధ్యక్షులు మౌలానా హఫీజ్ పీర్ షబ్బీర్ అహ్మద్ మృతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. హిందూ-ముస్లిం ఐక్యతకు ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశారని.. మానవతావాదిగా ఆయన చేసిన సేవలు నిరుపమానమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఆయన కుటుంబీకులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. మౌలానా షబ్బీర్ అహ్మద్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు సీఎం పేర్కొన్నారు.

## వెలుగుల దిశగా ఏపీ అడుగులు!

**పారిశ్రామిక ప్రోత్సాహకాలకు రూ.1500 కోట్లు విడుదల - ఎక్స్ వేదికపై దీపావళి శుభాకాంక్షలు ప్రకటించిన సీఎం**

అమరావతి (చైతన్య రథం): చీకటిపై వెలుగులెప్పుడూ విజయం సాధిస్తాయన్న విషయాన్ని ప్రతి దీపావళి మనకు గుర్తు చేస్తోందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దీపావళి పండుగ వేళ ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు మరో తీపికబురు ప్రకటించారు. పరిశ్రమలకు మద్దతుగా, వ్యాపారాలకు ఏపీని గమ్యస్థానంగా నిలిపేందుకు ప్రోత్సాహకాలు అందుస్తున్నామని, పరిశ్రమలకు ఎప్పటినుంచో పెండింగ్‌లోవున్న ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ విడుదలకు నిర్ణయించామని పేర్కొన్నారు. తొలి విడతగా రూ.1500 కోట్ల పారిశ్రామిక రాయితీల విడుదలకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఆంధ్రప్రదేశ్ ప్రగతిలో భాగస్వాములైన పారిశ్రామికవేత్తలకు అండగా నిలవాలన్న లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో చిన్న, మధ్యతరహా వ్యాపారులకు భారీ ఊరట లభించనుంది. పేదలకు సంక్షేమ పథకాలు, పెట్టుబడులతో ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగులకు ఆర్థిక చెల్లింపులు, వ్యాపారస్తులకు ప్రోత్సాహకాలు అందిస్తూ అన్ని వర్గాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీని వ్యాపారం, వృద్ధికి అనుకూలమైన గమ్యస్థానంగా మార్చడమనే నిబద్ధతతో ప్రభుత్వం స్థిరంగా ఉందని పేర్కొన్నారు. "ఆశ పురోగతికి దారితీస్తుంది. రాష్ట్రాభివృద్ధిలో భాగంగా.. సంపన్న భవిష్యత్తువైపు మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉంటాను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్‌లో పేర్కొన్నారు.

చైతన్యరథం

# ఇక ఏఐ అడ్రెస్ ఏపీ

- టెక్ ఇండస్ట్రీ రాకతో రాష్ట్ర స్వరూపమే మారనుంది
- గూగుల్ రాకపై మూర్ఖుల విమర్శలు పట్టించుకోం
- జీఎస్టీ సంస్కరణలతో ప్రతి కుటుంబానికి రూ.15 వేలు ఆదా
- రాష్ట్రాన్ని పీడించిన రాక్షసుడిని ప్రజలు ఓటుతో తరిమేశారు
- ఇక వైకుంఠపాళి వద్దు.. సుస్థిర పాలనతోనే అభివృద్ధి
- 'పున్నమిఘాట్' వేడుకల్లో సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

విజయవాడ (చైతన్య రథం): విశాఖపట్నానికి గూగుల్ ఏఐ డాటా సెంటర్ రావడాన్ని జీర్ణించుకోలేని కొందరు మూర్ఖులు రాజకీయ కక్షతో అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని, అటువంటివారి మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏర్పాటువల్ల 12 దేశాలకు సేవలు అందుతాయన్నారు. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల, విదేశాల్లో పెడుతున్న అతి పెద్ద పెట్టుబడి ఇదే కావడం ఏపీకి గర్వకారణమన్నారు. హైదరాబాద్ అభివృద్ధివల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం అక్కడినుంచే వస్తోందని, ఇప్పుడు ఏపీలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఏపీని ఏఐకి చిరునామాగా మారుస్తామని స్పష్టం చేశారు. ఏఐవల్ల రాబోయే పదేళ్లలో ఊహించని అభివృద్ధి రాష్ట్రంలో జరగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలని... ప్రపంచంలోనే తెలివైన వారికి చిరునామాగా ఏపీ ఉంటుందని ముఖ్యమంత్రి తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్‌లో సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన దీపావళి వేడుకల్లో సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. అనాథ పిల్లలతో కలిసి క్రాకర్ షోను వీక్షించారు. అనంతరం సభను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

## రాక్షసుణ్ని ప్రజలు ఓటుతో తరిమేశారు

ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని పట్టి పీడించిన రాక్షసుడిని ప్రజలు ఓటు ఆయుధంతో తరిమేశారని, ఎన్డీఏ కూటమిని 94శాతం స్ట్రైక్ రేటుతో గెలిపించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. "వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందించింది. రాష్ట్రంలో మళ్లీ వైకుంఠపాళి వద్దు. డబుల్ ఇంజన్ సర్కారుతో అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందుతోంది. 2019-24 మధ్య ప్రజలెవరూ సంతోషంగా పండుగలే జరుపుకోలేదు. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చాక ప్రజలంతా సుఖంగా ఉన్నారు. జీఎస్టీ సంస్కరణల ఉత్సవాలు దసరాతో ప్రారంభించి దీపావళి వరకూ నిర్వహిస్తున్నాం. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది. జీఎస్టీవల్ల ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేలు ఆదా అవుతోంది. దీపావళి పండుగ ఒక సందేశం ఇస్తుంది. నరకాసురుడు సమాజాన్ని అతలాకుతలం చేస్తే శ్రీకృష్ణుడు ఆ రాక్షసుణ్ణి వధించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాడు. అదే దీపావళిగా జరుపుకుంటున్నాం' అని సీఎం చంద్రబాబు పండుగ విశిష్టతను వివరించారు.




## ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నాం

'15 నెలల్లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలోపెట్టాం. తల్లికి వందనం, పింఛన్లు, స్త్రీశక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, దీపం-2, అన్న క్యాంటీన్లు, అన్నదాత సుఖీభవ, ఆటో డ్రైవర్లకు ఆర్థికసాయం వంటి హామీలన్నీ అమలు చేశాం. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యోగులకు దీపావళి సందర్భంగా ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయించాం. పోలీస్ సోదరులకు ఒక సరెండర్ లీవ్ ఇస్తున్నాం. ఆర్టీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తున్నాం. 4వ తరగతి ఉద్యోగుల గౌరవం పెంచేలా రీ డిజిగ్నేట్ చేస్తాం.

ఉద్యోగుల హెల్త్ కార్డుల సమస్య సహా ఇతర సమస్యలనూ పరిష్కరిస్తున్నాం. తెలుగుజాతి ప్రపంచంలో అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నాను. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ 25 ఏళ్లు పూర్తిచేసుకున్నారు. మోదీ సారథ్యంలో మనదేశం 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటుంది. 2047నాటికి దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌గా నిలుస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పునరుద్ఘాటించారు. పున్నమిఘాట్‌లో నిర్వహించిన క్రాకర్ షోను అనాథ పిల్లలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు వీక్షించారు.









చైతన్యరథం







# ప్రజలవద్దకు ముఖ్యమంత్రి

**- జిఎస్టీ సంస్కరణలపై చిరువ్యాపారులతో చిట్‌చాట్**

**- సమస్యలు తెలుసుకుంటూనే ధరల తగ్గుదలపై ఆరా**

**- బీసెంట్ రోడ్డులో ప్రజలతోనూ చంద్రబాబు ముచ్చట్లు**

విజయవాడ (చైతన్య రథం): ప్రజల వద్దకే ముఖ్యమంత్రి చంద్రబాబు వెళ్లారు. విజయవాడ బీసెంట్ రోడ్డులో చిరు వ్యాపారులు, కొనుగోలుదారులను క్షేత్రస్థాయిలో కలుసుకుని -ప్రభుత్వ పాలనాంశాలపై ఆరా తీశారు. ప్రజాభిప్రాయాన్ని నేరుగా వారినుంచి తెలుసుకున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఎస్టీ సంస్కరణల ఫలితాలు ప్రజలకు ఏమేరకు అందుతున్నాయో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. నడకతోనే చిరు వ్యాపారులను కలిసి వారివారి సమస్యలు తెలుసుకుంటూనే.. జిఎస్టీ సంస్కరణల ఫలితాలు ఏమేరకు అందుతున్నాయి.. సంతృప్తిస్థాయి ఎంత? అన్న వివరాలను సేకరించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం సాయంత్రం విజయవాడ బీసెంట్‌రోడ్‌లో పర్యటించారు. పలువురు చిరు, వీధి వ్యాపారులు, జనరల్ స్టోర్, చెప్పులషాపు నిర్వాహకులతో మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపు కారణంగా వస్తువుల ధరల తగ్గుదలను గురించి ఆయా వర్గాల వారిని అడిగి తెలుసుకున్నారు. చింతజపూడి దుర్గారావు అనే వీధి వ్యాపారితో సీఎం చంద్రబాబు మాట్లాడారు. తాను ప్రమిదలు, జ్యూట్ బ్యాగులు విక్రయిస్తానని ముఖ్యమంత్రికి వ్యాపారి తెలిపారు. ఆయనకున్న సమస్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మరో వీధి వ్యాపారి యక్కలి బాలకృష్ణతో మాట్లాడారు. చదలవాడ వెంకటకృష్ణారావు అనే చెప్పుల షాపు యజమానినుంచి ప్రభుత్వ పాలనాంశాలపై వివరాలు తీసుకున్నారు. వ్యాపారం నడుస్తున్న తీరు, చెప్పులపై జీఎస్టీ ఏమేరకు తగ్గింది, విక్రయాల గురించి ఆరా తీశారు. బట్టల షాపునకు వెళ్లి అందులో సేల్స్ గర్ల్‌గా పనిచేస్తోన్న గొడవర్తి లక్ష్మీతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. అనంతరం కిరాణా షాపు వద్దకు వెళ్లి నిర్వాహకుడు బొడ్డు శ్రీనివాస్‌తో చంద్రబాబు మాట్లాడారు. నిత్యావసర వస్తువుల జీఎస్టీ తగ్గింపు ఎంతవరకు ఉందని, గతానికి ఇప్పటికీ ధరల వ్యత్యాసం గురించి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా బీసెంట్‌రోడ్‌కు వచ్చిన కొందరు కొనుగోలుదారులతోనూ సీఎం మాట్లాడారు. వారితో ఫోటోలు దిగి.. రాష్ట్ర ప్రజలు ఆనందోత్సాహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని కోరుకుంటూ.. శుభాకాంక్షలు తెలిపారు.












## అందరం కలిసికట్టుగా

# రాష్ట్రాన్ని పునర్నిర్మించుకుందాం



- మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి
- చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అండగా నిలిచిన ఎన్ఆర్ఐలు
- ఏపీకి గత 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- కేంద్ర సహకారం వల్ల రాష్ట్రానికి గూగుల్ సిటీ
- ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి
- ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్

సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): అందరం కలిసికట్టుగా రాష్ట్రాన్ని పునర్ నిర్మించుకుందాం.. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి.. ఆంధ్ర రాష్ట్రం కోసం ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు ఇచ్చారు. ఆస్ట్రేలియాలో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీ ఎన్ఆర్‌టి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ఏ దేశానికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారన్నారు. ఈ ప్రపంచంలో తెలుగు వాళ్ళు లేని దేశం ఏదీ లేదు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు మనదే డామినేషన్. నేను ఎయిర్‌పోర్ట్ దగ్గర నుంచి చూస్తున్నాను. ఆస్ట్రేలియా ప్రభుత్వం కూడా ఒక అధికారిని నియమించింది. మా ప్రధానికి కూడా ఇంతగా స్వాగతం ఉండదని ఆయన అంటున్నారు. మీ జోషే వేరు. మీ మాస్ జాతర సూపర్. తెలుగు జాతికి గుర్తింపు తీసుకువచ్చిన వ్యక్తి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు. తెలుగు వాడి పౌరుషాన్ని ఢిల్లీకి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. ఆనాడు మన ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేస్తే ఢిల్లీనే గడగడలాడించి తిరిగి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ఏ ఆశయాల తో తెలుగుదేశాన్ని స్థాపించారో వాటిని జన నాయ కుడు, మన నాయకుడు చంద్రబాబునాయుడు ముందుకు తీసుకెళుతున్నారు. చంద్రబాబునాయుడు తెలుగువాడి సత్తాను ప్రపంచానికే పరిచయం చేశారు. 1995లో పెద్దఎత్తున సంస్కరణలు తీసుకువచ్చి ఐటీ విద్యను సామాన్యులకు దగ్గర చేశారని మంత్రి లోకేష్ అన్నారు.

### అండగా నిలిచిన ఎన్ఆర్ఐలు

కంప్యూటర్ అన్నం పెడుతుందా అని ఆనాడు చాలా మంది ఎగతాళి చేశారు. ఫ్లైఓవర్లు కడితే అభివృద్ధి జరిగినట్లా, ఎయిర్‌పోర్ట్ నిర్మాణం వల్ల ఏం జరుగుతుందని ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు వారి నోటి నుంచి మాట రావడం లేదు. ఆయన వయస్సు 75 అయినా ఇప్పటికీ 25 ఏళ్ల కుర్రాడిలా పరిగెడతారు. ఆయన మంత్రివర్గంలో చాలా మంది యువకులం ఉన్నాం. ఇప్పటికీ ఆయన స్పీడ్ ను మేం అందుకోలేకపోతున్నాం. ఆయన క్వాంటం కంప్యూటింగ్ అంటే నాకే అర్థం కాలేదు. నేను చాట్ జీపీటీలో వెతికాను. అందుకే ఆయనను విజనరీ అంటాం. ఇంకొకరిని ప్రిజనరీ అంటాం. అర్థం అయిందా రాజా! అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు నాన్ రెసిడెంట్ ఇండియన్స్ అంటారు. నేను మాత్రం మిమ్మల్ని ఎంఆర్ఐ లు అంటాను. ఎంఆర్ఐ లు అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. సముద్రాలు దాటినా సొంత ఊరు, సొంత రాష్ట్రం అంటే మీకు ఎంతో ప్రేమ. చంద్రబాబుని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు మీరంతా ఎంతో బాధపడ్డారు. ఆస్ట్రేలియాలోని ప్రతి సిటీ లో మీరు నిరసన కార్యక్రమాలు చేశారు. మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ రోజు హైదరాబాద్ లో 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. అప్పుడే ప్రజలకు సేవ చేయాలని, ప్రజల మెప్పు పొందాలని సంకల్పించాను. సొంత రాష్ట్రాన్ని కాపాడేందుకు 2024 ఎన్నికలను మీ సొంత ఎన్నికల్లా భావించారు. మీరే ఒక ఎమ్మెల్యేగా, ఎంపీగా నిలబడితే ఎంత కష్టపడతారో అదే విధంగా ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టపడ్డారు. కూటమి గెలుపుకోసం అహర్నిశలు కష్టపడ్డారు. దాని ఫలితమే ఎన్నికల్లో 94శాతం సీట్లు గెలిచాం. మేం గెలుస్తామని తెలుసు కానీ.. ఇలాంటి వేవ్ వస్తుందని ఊహించలేదు. దీనివెనుక ఇక్కడున్న ప్రతి వ్యక్తి కష్టం ఉందని మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు

ప్రజలు మాకు అద్భుతమైన మాండేట్ ఇచ్చారు. 50 మంది ఎమ్మెల్యేలు మొదటిసారి గెలిచారు. అందులో నేనూ ఒకడిని. 25 మంది మంత్రుల్లో 17 మంది మంత్రులు కొత్తవారు. కసితో, పట్టుదలతో పనిచేస్తున్నాం. చంద్రబాబు 1995లో ఏ మ్యాజిక్ చేసి తెలుగువారిని తలెత్తుకుని తిరిగేలా చేశారో.. అదే పునరావృతం చేయాలని అహర్నిశలు కష్టపడుతున్నాం. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండి. రెండింటినీ కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలి. గత 16 నెలలుగా ఏ రాష్ట్రానికి రాని విధంగా రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఒక్క ఏపీకి వచ్చాయి. ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ కూటమి ప్రభుత్వ నినాదం. అనంతపూర్‌ను ఆటోమోటివ్ హబ్ గా, ఉత్తర అనంతపూర్, కర్నూలును రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. లైమ్ స్టోన్ ఉన్న దగ్గర సిమెంట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. చిత్తూరు, కడపను ఎలక్ట్రానిక్స్ మ్యానుఫాక్చరింగ్ హబ్‌గా మారుస్తాం. నెల్లూరుకు రిఫైనరీని కూడా తీసుకురాబోతున్నాం. ప్రకాశం జిల్లాను సీబీజీ హబ్‌గా, కృష్ణా, గుంటూరు జిల్లాలను క్యాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీగా, ఉభయ గోదావరి జిల్లాలను డిఫెన్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కష్టపడుతున్నాం. కర్నూలుకు డ్రోన్ సిటీని ఇప్పటికే ప్రకటించాం. పనులు కూడా మొదలుపెడుతున్నాం. ఉత్తరాంధ్రను మెడికల్ డివైజ్ మ్యానుఫాక్చరింగ్, ఫార్మా హబ్‌తో పాటు స్టీల్ సిటీగా, ఇప్పుడు ఏకంగా డేటా సిటీగా ప్రజా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మంత్రి లోకేష్ ఉద్ఘాటించారు.

### 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నాం. దేశంలో చాలా రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు.. ఇద్దరూ కలిసికట్టుగా ఆంధ్ర రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విశాఖ ఉక్కును కాపాడుకున్నాం, రైల్వే జోన్‌ను ఏర్పాటుచేసుకున్నాం, ఆగిపోయిన అమరావతి పనులు తిరిగి ప్రారంభించాం. ఐదేళ్లలో పోలవరం పనులు కూడా పూర్తిచేసి గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తీసుకెళ్తామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### కేంద్ర సహకారం వల్ల రాష్ట్రానికి గూగుల్ సిటీ

కేంద్ర సహకారంతో కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ.. ఇలా అనేక కార్యక్రమాలు మనం చేయగలుగుతున్నాం. వాస్తవంగా గూగుల్ సిటీ కూడా మనకు వచ్చిందంటే దానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ సహకారం. గూగుల్ ను ఏపీకి రావాలని నేను కోరినప్పుడు కేంద్రంలో కొన్ని చట్టాల్లో సవరణలు చేయాలని చెప్పారు. అప్పుడు ముఖ్యమంత్రి.. ప్రధానితో మాట్లాడారు. దీంతో ప్రధాని స్వయంగా ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడటంతో చట్టాలను సవరించే పరిస్థితి వచ్చింది. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ ఇదేవిధంగా జరిగింది. ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ అనకాపల్లికి వచ్చింది. మరోవైపు నాకు సోదర సమానుడైన పవనన్న.. ఒక క్లారిటీతో కలిసికట్టుగా ముందుకు వెళ్దామని చెప్పారు. పొత్తు ఉన్నప్పుడు చిన్న, చిన్న సమస్యలు ఉంటాయి. వచ్చే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా ఏపీని ముందుకు తీసుకెళ్దామని పదేపదే చెబుతున్నారు. అన్ని రంగాల్లో ఆంధ్ర రాష్ట్రం నెం.1గా ఉండాలనేదే ఏకైక అజెండా. మళ్లీ తెలుగువారు గర్వంగా తలెత్తుకునే పరిస్థితి రావాలి. గత ఐదేళ్లు మనం తలదించుకుని బతికిన పరిస్థితి ఉంది. పీపీఏలను రద్దు చేశారు. అనేక ప్రాజెక్టులను రద్దు చేశారు. దానివల్ల ఏపీతో పాటు దేశం కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి పరిస్థితి రాకుండా ఉండాలనే లక్ష్యంతో పవనన్న, చంద్రబాబు కలిసికట్టుగా పనిచేస్తున్నారు. రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### ఎన్ఆర్ఐలు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలి

మీరు మీ కంపెనీల్లో రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లు కావాలని ఇక్కడున్న వారిని కోరుతున్నా. ఆంధ్ర రాష్ట్రం గురించి మాట్లాడండి. మీరు మాట్లాడితే మార్కెటింగ్ సులభతరం అవుతుంది. ఏదైనా కంపెనీ దేశంలో పెట్టుబడులు పెట్టాలనుకున్నప్పుడు మాకు తెలియజేయండి. దానిని సాకారం చేసే బాధ్యత మేం తీసుకుంటాం. గడచిన ఐదేళ్లు మీరు మాతో కలిసి పోరాడారు. మనం మన రాష్ట్రాన్ని కాపాడుకున్నాం. ఇప్పుడు కలిసికట్టుగా మన రాష్ట్రాన్ని మనం పునర్ నిర్మించుకోవాలి. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదిద్దే లక్ష్యంలో మీరందరూ భాగస్వామ్యం కావాలి. అద్భుతమైన అవకాశాలు ఉంటాయి. ఏదీ అంత సులభం కాదు. నా జీవిత ప్రయాణం చూస్తే మీకు అర్థమై ఉంటుంది. కష్టపడదాం. ఒక ఫోకస్‌తో పనిచేద్దాం. ఎదురుదెబ్బలు తగిలినా నిలబడదాం. మన రాష్ట్రాన్ని మనం నిర్మించుకుందామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

### గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలూ అంతే

నాకు గూగుల్ ఎంత ముఖ్యమో ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యం. ఏపీఎన్ఆర్టీలో మీకు మద్దతుగా ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తాం. దానిని ఎకనామిక్ డెవలప్ మెంట్ బోర్డుకు లింకప్ చేస్తాం. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పిస్తే నేను మీకు అండగా నిలబడతా. ఒక్కసారి ఏపీలో పెట్టుబడులు పెడితే అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్‌గా భావించి శ్రద్ధ తీసుకుంటాం. ఆస్ట్రేలియాలో సుమారు 75 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. న్యూజిలాండ్ లో 25 వేల మంది తెలుగు వాళ్లు ఉన్నారు. 21 వేల మంది తెలుగు విద్యార్థులు ఆస్ట్రేలియాలో చదువుకుంటున్నారు. మీకు ఏపీ ఎన్ఆర్‌టీ ఎప్పుడూ అండగా నిలబడుతుంది. ఓంక్యాప్ ద్వారా లక్ష మందికి విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రోజు మీ ముందు ఉన్నానంటే కారణం ఆస్ట్రేలియా ప్రభుత్వం. ఐదేళ్ల నుంచి స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌కు రావాలని ఆహ్వానిస్తున్నారు. ఇప్పుడు అనేక యూనివర్సిటీలను కలుస్తున్నాం. అందరం కలిసకట్టుగా పనిచేస్తే చరిత్రను తిరగరాయవచ్చని మంత్రి లోకేష్ అన్నారు. అనంతరం పలువురు ప్రవాసాంధ్రులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సిడ్నీలో భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్.జానకీ రామన్, ఏపీ ఎన్ఆర్‌టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్‌తో పాటు వెంకటేష్ ఎనికేపాటి, కిషోర్ బలుసు, విజయ్ చెన్నుపాటి, నవీన్ కుమార్ నెలవల్లి, విశ్వనాథ్ దాసరి, తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

## ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో

# పెట్టుబడులకు సహకరించండి



- **ఆస్ట్రేలియా-ఇండియా స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో ఏపీని చేర్చండి**
- **ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్ కేతో భేటీలో మంత్రి లోకేష్ వినతి**



సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఏపీ ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియా పెట్టుబడులకు సహకరించాలని ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కే ను ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన మంత్రి లోకేష్ ఆదివారం సిడ్నీలో జోడి మెక్ కే తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... కీలకమైన పెట్టుబడులకు గమ్యస్థానంగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం స్టేట్ ఎంగేజ్‌మెంట్ ఎజెండాలో చేర్చాలని కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రధాన ప్రాజెక్టుల్లో (ఎనర్జీ, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ రంగాల్లో) భాగస్వామ్యం వహించేలా ప్రముఖ ఆస్ట్రేలియన్ సీఈవోలకు మా రాష్ట్ర ప్రత్యేకతలను తెలియజేయాలని అన్నారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీ భాగస్వామ్యాన్ని అనుమతించాలని, ఆ సెషన్‌లో ప్రాధాన్యతా రంగాలు, పెట్టుబడికి సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులను ప్రదర్శిస్తామని చెప్పారు. ఫోరం వాణిజ్య, పెట్టుబడుల ఎజెండాలో "ఇన్వెస్టింగ్ ఇన్ ఆంధ్రప్రదేశ్ - గేట్ వే ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా" అనే అంశంపై ఉమ్మడి నివేదికలకు అవకాశం కల్పించాలని కోరారు. ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెక్ కే మాట్లాడుతూ ఆస్టేలియా - భారత్ నడుమ ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి 2012లో ఇరుదేశాల ప్రధానమంత్రుల నేతృత్వంలో ఫోరంను ప్రారంభించినట్లు చెప్పారు. ఇరుదేశాలకు చెందిన అగ్రశ్రేణి పారిశ్రామికవేత్తలు ఇందులో భాగస్వాములుగా ఉన్నట్లు తెలిపారు. ఇరుదేశాల నడుమ వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యం, వలసలపై దృష్టి సారిస్తున్నామన్నారు. రెండుదేశాల నడుమ 48.4 బిలియన్ డాలర్ల వాణిజ్య భాగస్వామ్యానికి మద్దతు ఇవ్వడంతోపాటు ద్వైపాక్షిక సహకారాన్ని పెంచడానికి విధానపరమైన మద్దతును అందిస్తున్నామని చెప్పారు. విధానపరమైన సహకారాన్ని సులభతరం చేసేందుకు సీఐఐతో కలసి పనిచేస్తున్నట్లు తెలిపారు.












# ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం



సిడ్నీ/ఆస్ట్రేలియా (చైతన్యరథం): ఆస్ట్రేలియా చేరుకున్న మంత్రి లోకేష్‌కు ఆదివారం సిడ్నీ విమానాశ్రయంలో ప్రవాసాంధ్రులు ఘనంగా స్వాగతం పలికారు. టీడీపీ ఆస్ట్రేలియా విభాగం నాయకులు మంత్రి నారా లోకేష్‌ను సాదరంగా ఆహ్వానించారు. తెలుగుదేశం ఆస్ట్రేలియా ప్రెసిడెంట్ విజయ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్ ఆధ్వర్యంలో సిడ్నీ విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు తెలుగు ప్రజలు స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ కు స్వాగతం పలికేందుకు బ్రిస్బేన్, క్యాన్బెర్రా, అడిలైడ్, మెల్బోర్న్, న్యూజిలాండ్, న్యూకాసిల్ నుండి తెలుగు ఎన్ఆర్ఐలు సిడ్నీ తరలి వచ్చారు. అందరినీ అప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్ అందరితో ఫొటోలు దిగారు. మంత్రి లోకేష్ ను స్వాగతిస్తూ సిడ్నీ నగరంలో టవర్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు.
















# పర్యావరణ హితంగా దీపావళి

## - రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి పండుగ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకునే పండుగ దీపావళి సందర్భంగా తెలుగు ప్రజలందరికీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ– తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని పవన్ ఆకాంక్షించారు.

**అందరి జీవితాల్లో వెలుగులు నిండాలి**

**- మంత్రి అచ్చెన్నాయుడు**



రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ సందర్భంగా వ్యవసాయమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అంధకారంపై వెలుగు విజయం సాధించిన దీపావళి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐకమత్యం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు. ఈ దీపావళి ప్రతి ఇంటికి వెలుగు మాత్రమే కాదు, ఆశ, అభివృద్ధి, సంక్షేమం కూడా తీసుకురావాలి. సీఎం చంద్రబాబు దూరదృష్టితో మన రాష్ట్రం మరోసారి వెలుగులు విరజిమ్ముతూ ప్రకాశిస్తుందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి నిర్ణయం ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. సాంకేతికత, విద్య, వ్యవసాయం, పరిశ్రమ, ప్రతి రంగంలో నూతన ఆవిష్కరణలతో ముందుకు తీసుకెళ్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు లభిస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల విశ్వాసం కూటమి ప్రభుత్వానికి బలమన్నారు. ఈ దీపావళి అందరి జీవితాల్లో వెలుగులా మారాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో నిండిపోవాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

**ప్రతి ఇంట్లో సంతోషం వెల్లివిరియాలి**

**- మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



రాష్ట్ర ప్రజలందరికీ ఈ దీపావళి పర్వదినం సంతోషాల సంబరం కావాలని, అందరి జీవితాల్లో కాంతులు వెల్లివిరియాలని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజానీకానికి మంత్రి ఆనం శుభాకాంక్షలు తెలిపారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీక అయిన దీపావళి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐకమత్యం, సౌభాగ్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలని మంత్రి సూచించారు. పెద్దపెద్ద శబ్దాలు చేసే బాణాసంచా కాకుండా వెలుగుపువ్వుల పర్యావరణహిత దీపావళిని ఆనందంగా జరుపుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

**రాష్ట్రంలో కొత్త కాంతులు**

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



ప్రజలందరి జీవితాల్లో కన్నీటి, కష్టాల చీకట్లు తొలగి, సంతోషపు వెలుగు రేఖలు విరజిమ్మే దీపావళి పండుగను పురస్కరించుకుని తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ద్వాపర యుగంలో నరకాసుర వధతో.. నరక చతుర్ధశి నాడు ప్రజల జీవితాల్లో అంతులేని కాంతులు నింపగా, అదే స్ఫూర్తితో రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనకు చరమగీతం పాడి, కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టిన ప్రజలకు అంతే బాధ్యతతో సుపరిపాలన అందిస్తున్నాం. గత 16 నెలల పాలనలో రాష్ట్రంలో ప్రతీ రంగంలో సరికొత్త ఆశలు చిగురింపజేసి, అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ అభివృద్ధి సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నాం. గత పాలనలో కారు చీకట్లు కమ్ముకున్న రాష్ట్రాన్ని తన దూరదృష్టి, సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో సీఎం చంద్రబాబు ముందుండి నడిపిస్తున్న తీరుపై నమ్మకంతోనే నేడు పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు రాష్ట్రానికి తరలి వస్తున్నాయి. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలను సూపర్ సక్సెస్ చేశాం. జీఎస్టీ సంస్కరణలతో నిరుపేద కుటుంబాలకు ముందుగానే దీపావళి కానుకను అందించాం. మౌలిక సదుపాయాల కల్పనతో.. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో.. ఆంధ్రప్రదేశ్ గూగుల్ వంటి ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల పెట్టుబడులకు గమ్యస్థానంగా మారడం శుభ సూచకం. ఆర్థిక లోటు వెంటాడుతున్నా.. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములైన ఉద్యోగులకు డీఏ ఇచ్చేందుకు, పోలీసులకు సరెండర్ లీవ్ చెల్లింపులు వంటి అంశాలపై సీఎం సానుకూలంగా నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ ఉద్యోగుల అభ్యున్నతి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం. మొత్తంగా కూటమి పాలనలో రాష్ట్రంలో ప్రతీ ఇంటా ఈ పర్వదినం లక్ష్మీ సిరుల పంటను కురిపించి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

**అసత్యంపై సత్యం గెలుపునకు ప్రతీక దీపావళి**

**- మంత్రి సత్యకుమార్ యాదవ్**



రాష్ట ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ దీపావళి శుభాకాంక్షలు తెలియచేశారు. అసత్యంపై సత్యం గెలిచిన సందర్భంగా జరుపుకునే దీపావళి పర్వదినం అందరికీ ఎంతో ముఖ్యమైంది. ఈ పండుగ ప్రతీ ఇంట్లో వెలుగులు నింపాలి. ఆరోగ్యం కంటే గొప్ప సంపద లేదు, ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం. నరకాసురులుగా వ్యవహరిస్తూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి చూసి ఓర్వలేక అనుచితంగా, ఉద్దేశ పూర్వకంగా దుష్ప్రచారం చేసేవారిని నమ్మొద్దని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

**తెలుగు లోగిళ్లలో వెలుగు జిలుగులు**

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**



ప్రజలకు, కార్మికులందరికీ కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. మనిషి తనలోని మూర్ఖత్వాన్ని, అజ్ఞానాన్ని తొలగించుకుని జ్ఞాన దీపాలను వెలుగించుకోవాలనే తాత్విక సందేశాన్ని దీపావళి పండుగ మనకు అందిస్తుందని ఆయన ఒక సందేశంలో పేర్కొన్నారు. జీవితమంటేనే చీకటివెలుగుల సమాహారమని, దీపావళి నేర్పే పాఠం ఇదేనని ఆయన తెలిపారు. ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలని, వెలుగుల పండుగ తెలుగువారి జీవితాల్లో వేనవేల కాంతులు నింపాలని మంత్రి సుభాష్ ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ప్రజలు, కార్మికుల జీవితాల్లో వెలుగు జిలుగులు వచ్చాయన్నారు.

# వైకాపాది రాక్షస మనస్తత్వం

- **వ్యక్తిగత వైరాలకు కులరంగు నీచం**
- **కులాల కుంపట్లు రాజేయడం రాజకీయ దిగజారుడుతనం**
- **పజలు గుణపాఠం చెప్పినా బుద్ధి మారలేదు**
- **మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజం**




పాలకొల్లు (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో వ్యక్తిగత కారణాలతో జరిగిన హత్యకు కుల రంగు పులిమి వైకాపా విష ప్రచారం చేయడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి, దివాళా కోరుతనానికి పరాకాష్ట అని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.. ఆదివారం ఆయన పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మీడియాతో మాట్లాడారు. నెల్లూరు ఘటనకు కుల రంగు పులిమి..అక్కడ శవ రాజకీయాలు సృష్టించి ఆ మంటల్లో చలికాచుకోవాలని వైకాపా చూస్తోందని విమర్శించారు. ఇద్దరి మధ్య వ్యక్తిగత గొడవలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆ రెండు కులాలకు ఏమిటి సంబంధం అని నిలదీశారు. హత్య జరిగిన వెంటనే నిందితుడ్ని, అతని తండ్రిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపించారన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలచిందన్నారు. వాస్తవాన్ని వక్రీకరించి వైకాపా అవాకులు చెవాకులు పేలడం, కుల రంగు పూలమాలనుకోవడం ఆ పార్టీ రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అని మండిపడ్డారు. వైకాపా వికృత చేష్టలను, దిగజారుడు రాజకీయాలను రాష్ట్ర ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. కాపులపై వైకాపా వలకబోస్తోన్న మొసలి కన్నీరు చూసి ఆ సామాజిక వర్గీయులే నివ్వెరపోతున్నారని ఎద్దేవా చేశారు. అన్న ఎన్టీఆర్ దగ్గర నుంచి నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ కాపులకు చేసిన మేలు ఈ వర్గీయుల గుండెల్లో నిలిచి ఉందన్నారు. కాపులకు రాజకీయ అధికారంలో అత్యధిక భాగస్వామ్యం కల్పించిన పార్టీ.. తెలుగుదేశమే అన్న సంగతి గణాంకాలు తీస్తే వాస్తవాలు వెల్లడవుతాయని రామానాయుడు స్పష్టం చేశారు. పేటీఎం బ్యాచులతో, పెయిడ్ ఆర్టిస్టులతో, సాక్షి మీడియాతో కులాల మధ్య చిచ్చు రగల్చటం దేశద్రోహ నేరం కన్నా దారుణమన్నారు. విష ప్రచారాలు చేసే అసాంఘిక శక్తుల పైన, వారిని వెనక ఉండి నడిపిస్తున్న వారి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రాజకీయ ముసుగులో నేరగాళ్లు సృష్టించే వదంతులు, చేసే విష ప్రచారాలు నమ్మవద్దని ప్రజలకు మంత్రి రామానాయుడు విజ్ఞప్తి చేశారు.

**జనాదరణ ఓర్వలేకనే..**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 16 నెలల్లో జరిగిన అభివృద్ధిని,. అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలను రామానాయుడు గణాంకాలతో సహా వివరించారు. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ ప్రజల్లో పెరుగుతున్న జనాదరణను చూసి ఓర్వలేని వైకాపా విష ప్రచారం చేస్తూ తన రాక్షస ప్రవృత్తిని బయట పెట్టుకుంటోందన్నారు. అకృత్యాలు, అరాచకాలు, అవినీతి, శవ రాజకీయాల పునాదుల మీద ఏర్పడ్డ వైకాపా ప్రజల చేతిలో చావుదెబ్బ తిన్నా గుణపాఠం నేర్చుకోలేదని రామానాయుడు విమర్శించారు.

చైతన్యరథం

# జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు వరం

## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన కొనుగోళ్లు - సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ అవగాహనలో మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు (చైతన్యరథం): జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు వరమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో పెద్ద ఎత్తున జరిగిన బైక్ ర్యాలీలో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాను స్వయంగా బైక్ ని నడుపుతూ ప్రజలను మరింత ఉత్సాహపరిచారు. బైక్ ర్యాలీ నూజివీడు జంక్షన్ రోడ్డులోని పోతిరెడ్డిపల్లి టర్నింగ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం నుండి ప్రారంభమై చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు సాగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశపు హాలులో జరిగిన కార్యక్రమాన్ని మంత్రి జ్యోతి వెలి గించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభ్యలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలు సామాన్యులకు ఒక వరమని, ప్రజల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చాయన్నా రు. జీఎస్టీ సంస్కరణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలలో నష్టం వచ్చినప్పటికీ, ప్రజల కొనుగోలు శక్తిని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాయన్నారు. జీఎస్టీ సంస్కరణల కారణంగా మనం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులైన పాలు నుండి వాహనాల వరకు, రైతులు సాగుకు వినియోగించే వస్తువులు, ట్రాక్టర్లు వంటి యంత్ర పరికరాలు, భారీ వాహనాల ధరలు




తగ్గాయన్నారు. జీఎస్టీ సంస్కరణలతో ముడిసరుకుల ధరలు తగ్గి, వస్తువుల తయారీ వ్యయం తగ్గుతుందన్నారు. దీంతో మన దేశ ఉత్పత్తులు తక్కువ ధరలకే నాణ్యంగా తయారవుతాయన్నారు. ప్రపంచ స్థాయిలో మన ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరుగుతుందన్నారు. ఔషదాలపై 5 శాతానికి జీఎస్టీ తగ్గించడం, కేన్సర్ వంటి దీర్ఘకాలిక రోగాలకు వాడే ఔషదాలపై జీఎస్టీని పూర్తిగా మినహాయించడంతో వాటిని వినియోగించేవారి ఎంతో సాంత్వన కలుగుతుందన్నారు. అంతేకాక జీవిత, ప్రమాద, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై జీఎస్టీని పూర్తిగా తొలగించారన్నారు. వీటిని ప్రజలందరూ పూర్తిగా తెలుసుకునేలా, జీఎస్టీ సంస్కరణల ఫలాలు ప్రతీ కుటుంబానికి అందేలా, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా వాటిపై ప్రజలకు మరింత అవగాహన కలిగించేందుకు గత నెల రోజుల నుండి వివిధ అంశాలపై గ్రామ/వార్డ్ సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ పై జిల్లాలోని 7 లక్షల కుటుంబాల కు ప్రతీ ఇంటికి వెళ్లి అవగాహన కలిగించామన్నా రు. సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్‌ను ప్రజలందరూ సద్వినియోగం చేస్తుకుంటున్నారని, నెలరోజుల్లోనే షుమారు లక్ష కోట్ల రూపాయలకు పైగా అమ్మకాలు పెరిగాయన్నారు. పాత జీఎస్టీ ధరలకు వస్తువులను అమ్మే వారిని ప్రజలు ప్రశ్నించాలని, వారిపై ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి పార్థసారథి చెప్పారు.

నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో అన్ని రకాల వస్తువుల ధరలు తగ్గడంతోపాటు ప్రజల కొనుగోలు శక్తి కూడా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ ఎం శ్రీహరి, నూజివీడు మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కో ఆప్షన్ మెంబెర్ సిహెచ్ దుర్గా ప్రసాద్, నియోజకవర్గంలోని మండల తహసీల్దార్లు, ఎంపిడిఓలు, టీడీపీ నూజివీడు పట్టణ అధ్యక్షుడు జగదీశ్, ప్రముఖులు వాసు, ప్రభు, ఆది, ఇళయరాజా, ప్రసాద్, వేణు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవాలి

- ముస్లిం మైనారిటీలకు మంత్రి ఫరూక్ పిలుపు
- చంద్రబాబు నేతృత్వంలో ముస్లింల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ
- కంపానియన్ షిప్ సంస్థ సేవలు ప్రశంసనీయం
- సీసీసీ అవార్డుల ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



విజయవాడ (చైతన్యరథం): సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వెళ్లడం ద్వారా ముస్లిం మైనారిటీలు అన్ని రంగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. ఆదివారం విజయవాడ నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో సీసీసీ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్ తో పాటు మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫరూఖ్ షిబ్లీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలంటే చదువుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా, అన్ని రంగాలలో ముస్లింలు ముందంజ వేయడానికి, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి కార్యోన్ముఖులుగా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టిందన్నారు. ముస్లిం కుటుంబాల ఆర్థిక పరిపుష్టి కోసం విరివిగా రుణ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. విద్యాపరంగా ఉన్నత కోర్సులకు, నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్ల విడుదల సమయంలో ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. కంపానియన్ షిప్ సంస్థ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీల అభ్యున్నతి కోసం, సంక్షేమం కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల నిర్వాహకుల బృందాన్ని మంత్రి ఫరూక్ అభినందించారు. కంపానియన్ సంస్థ సేవలను ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే రాయలసీమ ప్రాంతంలోని నంద్యాల, కర్నూలు, కడప ప్రాంతాలలో కూడా విస్తరింప చేయాలని మంత్రి సూచించారు. ముస్లింలు అన్ని రంగాలలో రాణించడానికి వీలు కలిగించే కార్యక్రమాలకు రాజకీయాలకు అతీతంగా పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గానికి విద్య, క్రీడలు, వ్యాయామం తదితర రంగాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వారికి అవార్డులను, ప్రశంసా పత్రాలను మంత్రి ఫరూక్, మాజీ ఎమ్మెల్సీ టీడి జనార్ధన్, ఫరూక్ షిబ్లీ చేతుల మీదుగా కంపానియన్ షిప్ సంస్థ ప్రతినిధులు అందజేశారు. రాష్ట్రంలో ముస్లిం సమాజం తరఫున సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని గుర్తించి వారి ప్రతిభను జనాల్లోకి తీసుకొని వెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో కూడా కంపానియన్ షిప్ సంస్థ నిర్వహిస్తుందని సీసీసీ అవార్డుల నిర్వాహకులు షబ్బీర్, సిరాజ్,మన్సూర్ పేర్కొన్నారు.

మంత్రి ఫరూక్ దీపావళి శుభాకాంక్షలు–

దీపావళి పర్వదినాన్ని సంతోషంగా నిర్వహించుకోవాలంటూ మంత్రి ఎన్ఎండి ఫరూక్ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలు, పారిశ్రామిక ప్రగతి, అభివృద్ధి, సంక్షేమం, ఇలా అన్ని రంగాలు చీకట్లో మగ్గిపోయాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఏపీలో అడుగు పెడుతున్నాయి. ప్రజలు, ఉద్యోగుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో రాష్ట్రంలో వెలుగులు విరజిమ్ముతున్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. తాజాగా ఉద్యోగులకు డీఏ, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు ఊరట నిచ్చే ఎన్నో నిర్ణయాలను, పారిశ్రామిక ప్రగతికి ఆర్థిక ప్రోత్సాహకాలను దీపావళి ముందు రోజే కూటమి ప్రభుత్వం ప్రకటించడం.. ప్రజలు, అభివృద్ధి, సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని స్పష్టం చేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు.

### లక్ష్మీనాయుడి హత్యకు..

# ఆర్థిక లావాదేవీలే కారణం

- కులం రంగు పులమొద్దు
- నిందితులను కఠినంగా శిక్షిస్తాం
- హెూంమంత్రి అనిత స్పష్టీకరణ
- సీఎం ఆదేశాలతో బాధిత కుటుంబానికి మంత్రులు అనిత, నారాయణ పరామర్శ
- ముఖ్యమంత్రికి సమగ్ర నివేదిక అందిస్తామన్న మంత్రులు
- బాధిత కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



కందుకూరు (చైతన్యరథం): దారకానిపాడు గ్రామంలో తిరుమలశెట్టి లక్ష్మీ నాయుడు హత్యోదంతంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షిస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులకు శిక్షపడేలా చేస్తాం.. నిందితులకు సహకరించిన వారినీ విడిచి పెట్టం.. వ్యక్తిగత, ఆర్థిక కారణాలతో జరిగిన ఈ హత్యను కులాలకు ఆపాదించొద్దని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా కందుకూరు నియోజకవర్గం గుడ్లూరు మండలంలోని దారకానిపాడు గ్రామంలో ఈ నెల 2న హత్యకు గురైన లక్ష్మీ నాయుడు కుటుంబాన్ని ఆదివారం పురపురపాలక శాఖ మంత్రి నారాయణతో కలసి హెూం మంత్రి అనిత పరామర్శించారు. లక్ష్మీ నాయుడు భార్య సుజాత, అతని తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, అన్నివిధాలా ఆదుకుంటామని ప్రకటించడమే కాకుండా నేరుగా అక్కడి నుండే బాధితురాలితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ఫోన్‌లో మాట్లాడించారు. లక్ష్మీనాయుడు కుటుంబానికి సీఎం చంద్రబాబు ధైర్యం చెప్పారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిందితుడికి కఠిన శిక్షపడేలా చూస్తామన్నారు.

తన సోదరులతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తున్న లక్ష్మీనాయుడిని అదే గ్రామానికి చెందిన హరిశ్చంద్రప్రసాద్ కారుతో ఢీ కొట్టి చంపారు. వ్యక్తిగత కక్షలు, ఆర్థిక కారణాలతో జరిగిన ఈ హత్యలో పోలీసులు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. ఘటనపై రాజకీయంగా దూమారం లేవడంతో మరింత లోతుగా విచారణకు ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు మంత్రులు అనిత, నారాయణ ఆదివారం దారకానిపాడు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

అనంతరం మంత్రి నారాయణతో కలసి హెూంమంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నాయుడు హత్య దురదృష్టకరం అన్నారు. ఆర్థిక లావాదేవీలే కారణమని ప్రాథమిక విచారణలో తేలిందని, హత్య చేసిన నిందితులు, అందుకు ప్రేరేపించిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తామన్నారు. నిందితులను ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మృతుడి భార్య ఆవేదన, తల్లిదండ్రుల కడుపు కోతను అర్థం చేసుకుని ఈ హత్యను రాజకీయం చేయవద్దని అందరికీ నమస్కరించి చెబుతున్నామన్నారు. నేరస్థులకు కుల, మతాలు ఉండవని దీనికి కులాల రంగు పులిమి విద్వేషాలు రేకెత్తించవద్దని కోరారు. హత్య చేసిన వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునే విషయమై సమగ్ర నివేదిక తయారుచేసి ముఖ్యమంత్రికి అందిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కందుకూరు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాస్, జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తువులకు ఆర్థిక భరోసా జీఎస్టీ 2.0

## కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడి




శ్రీకాకుళం, (చైతన్యరథం): జీఎస్టీ 2.0 తో మంచి సంస్కరణలు అమలు అయ్యాయని కేంద్ర పౌర విమానయన శాఖామంత్రి మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ గ్రౌండ్స్ లో గడిచిన కొద్ది రోజులుగా సిక్కోలు ఉత్సవ్ పేరుతో జరుగుతున్న సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదికపై మాట్లాడిన రామ్మోహన్ నాయుడు.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే ఆలోచనతో జీఎస్టీ 2.0 కు ప్రధాని మోదీ ఆలోచన చేశారని.. అందుకు తగ్గట్టుగానే ఈ నెలరోజుల్లో అనేక మార్పులను చూశామని స్పష్టం చేశారు. దేశంలో ప్రతీ ఒక్కరు జీఎస్టీ 2.0 లబ్ధిని పొందారు అని తెలిపారు. లక్ష కోట్ల రూపాయలు ఈ నెలరోజుల్లో దేశ వ్యాప్తంగా ఈ లబ్ధి ఉన్నట్లు రామ్మోహన్ నాయుడు అన్నారు. జీఎస్టీ 2.0 విప్లవాన్ని ఎక్కువగా ఆంధ్రప్రదేశ్ నే వినియోగించుకుంటోందని.. అందుకే ప్రధాని మోదీ కూడా మన రాష్ట్రంలో కర్నూలు లో జరిగే కార్యక్రమానికి హాజరయ్యారని తెలిపారు. మరోసారి మోదీ ప్రసంగానికి, అందులో ముఖ్యమైన జీఎస్టీ ప్రసంగానికి తెలుగు అనువాదం చెయ్యడం ఆనందంగా ఉందని అన్నారు. జీఎస్టీ 2.0 ఫలాలను క్షేత్ర స్థాయిలో మరింతగా తీసుకువెళ్లేందుకు రాష్ట్రంలో అందరూ ప్రయత్నించాలని అన్నారు. స్వదేశీ వస్తువుల వాడకం.. జీఎస్టీ 2.0 లబ్ధికి జోడించాలని రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరు తమ జీవితంలో వీలున్నంత ఎక్కువగా టార్గెట్ పెట్టుకోవాలని, వస్తువుల వాడకం అలవాటు చేసుకోవాలని అన్నారు. హడావిడి ఎక్కువగా ఉన్న వస్తువులనే ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారని.. మెడ్ ఇన్ ఇండియా వస్తువుల మార్కెటింగ్ తక్కువగా ఉండటానికి ఇది ఒక కారణం అని అన్నారు. జీఎస్టీ 2.0లో దాగి ఉన్న రహస్యం దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడమే అని.. భారతీయుడిగా అది మన బాధ్యత అని గుర్తు చేశారు. భారతీయుని చెమటతో తయారైనా ప్రతీ వస్తువు మేడ్ ఇన్ ఇండియా గానే పరిగణించాలని అన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా చిన్న తరహా పరిశ్రమలు, కుటీర పరిశ్రమలు వృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. 140 కోట్ల జనాభా ఉన్న భారతీయుల మార్కెట్ కూడా చాలా విశాలమైనదని.. ఈ తరహా ప్రోత్సాహం అందిస్తే మరింత వృద్ధి చెందుతుందని తెలిపారు. ఆటో మొబైల్ రంగంలో జీఎస్టీ 2.0 అనేక మార్పులు తీసుకువచ్చిందని.. శ్రీకాకుళం జిల్లాలోనే జీఎస్టీ.2.0 తొలి నాళ్లలో రెండు వేలకు పైగా వాహన విక్రయాలు జరగడం శుభసూచకం అని అన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ఈ నెల రోజుల్లో 8000 కోట్ల రూపాయలు తెలుగువారికి ఆదా అయినట్టు గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కు.. కేంద్ర ప్రభుత్వ విప్లవాత్మక నిర్ణయాలు తోడవుతున్న శుభ సందర్భంలో మన రాష్ట్రంలో కూడా విశేష ఆర్థికాభివృద్ధి సాధించడం స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. డిల్లీలో ఏ తరహాలో జీఎస్టీ 2.0 ఉత్సవాలు జరిగాయో.. అందుకు తీసిపోని స్థాయిలో శ్రీకాకుళం లో సైతం ఉత్సవాలు సందడిగా సాగాయని.. నిర్వాహకులను అభినందించారు. ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన స్టాల్ లను కేంద్ర మంత్రి పరిశీలించారు. ఒక్కో వస్తువులో గతంలో ధర ఎంత ఉండేది.. ప్రస్తుత వ్యత్యాసం ఎంత అనేది అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన క్రాకర్స్ షో ను ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్, జిల్లా స్థాయి అధికారులు, వ్యాపార వర్గ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఘర్‌తో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత విద్యుత్

## పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వెల్లడి



పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని సత్యమ్మ దేవాలయం వద్ద పేద మధ్యతరగతి ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూపర్ గిఫ్ట్ జిఎస్టి 2 అవగాహన సదస్సుకు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, విద్యుత్ ఎస్ ఈ సంపత్ కుమార్, పరిశ్రమల జిల్లా అధికారి నాగరాజా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తగ్గిర జీఎస్టీ ధరలతో నిత్యవసర సరుకులు కొనుగోలు చేయాలని ప్రజలకు సూచించారు. అదే విధంగా సూర్య ఘర్ సోలార్ పవర్ ఏర్పాటు చేసుకుంటే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచిత విద్యుత్తుతో అందజేస్తామని తెలిపారు. బీసీలకు ప్రభుత్వం రూ.20వేలు సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. ప్రతి ఇంటిపై సూర్య ఘర్ సోలార్ పవర్ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.



శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా కార్యక్రమములో కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఎమ్మెల్యేలు శంకర్ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు

# స్వదేశీ వస్తువుల కొనుగోలుతోనే మన ఆర్థిక శక్తి పెరుగుదల

## టీడీపీ అరకు ఇంచార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర

పాడేరు, (చైతన్యరథం): స్వదేశీ వస్తువుల కొనుగోలుతోనే మన ఆర్థిక శక్తి పెరుగుతుందని తెలుగుదేశం పార్టీ అరకు ఇన్చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర అన్నారు. భారత్‌లో తయారయ్యే వస్తువులనే కొందామని మన ఆర్థిక శక్తిని పెంపొందించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. పాడేరు లోని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టరేట్లోని శనివారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన నేపద్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దొన్ను దొర గారు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగం పెంచాలన్న దృక్పథంతోనే జీఎస్టీలో సంస్కరణ తీసుకొచ్చిందన్నారు. జిఎస్టి సంస్కరణలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని చెప్పారు. గతంలో రకరకాల స్లాబుల్లో ఉన్న జిఎస్టిని కేవలం రెండు స్లాబల కిందకి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిందనే విషయాన్ని ప్రజలందరికీ వివరించాలన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులు, మెడిసిన్ పై జీఎస్టీలో తీసుకొచ్చిన మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రపంచ దేశాలు తయారు చేసే వస్తువుల వినియోగించడం ద్వారా వారికి ఆదాయాలు పెరిగే అవకాశాలున్నాయి తప్ప భారతదేశానికి ఎటువంటి ఉపయోగం లేదన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ భారతదేశంలో తయారయ్యే వస్తువులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగాలయ్య, తెలుగుదేశం పార్టీ పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి, ఐటీడీఏ పీవో శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ నాగసాహితి తదితరులు పాల్గొన్నారు.








# ఘనంగా రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ తదితరులు**



రాజానగరం, (చైతన్యరథం): రాజానగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం,అభినందన సభ రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. చైర్మన్‌గా తనకల రమణమ్మ నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలో ఆర్థిక శాఖ మాజీ మంత్రి, సీనియర్ నాయకులు యనమల రామకృష్ణుడు, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమండ్రి రూరల్ శాసనసభ్యుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ టీడీపీ నాయకులు కొత్తపల్లి ఆశిష్ లాల్, కూడా పాల్గొని నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు, నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులను ఉద్దేశించి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. మార్కెట్‌లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, రైతులకు సరైన ధర లభించేలా కమిటీ చర్యలు తీసుకోవాలని సూచించారు. బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ, రాజానగరం ప్రాంత రైతుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని, కొత్త పాలకమండలి రైతులకు, వ్యాపారులకు మధ్య వారధిగా పనిచేస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందించాలని కోరారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా శ్రీకూర్మం అభివృద్ధి

శ్రీకాకుళం, (చైతన్యరథం): శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. ఎమ్మెల్యేలు గొండు శంకర్, అదితి విజయలక్ష్మి గజపతిరాజు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి ఆదివారం ఆయన స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను పరిశీలించి. పురాణ ప్రాశస్త్యం గురించి తెలుసుకున్నారు. పుష్కరిణి పరిసర ప్రాంతాలను ఎలా అభివృద్ధి చేయొచ్చో క్షేత్రస్థాయిలో సమీక్షించారు.



దేశంలోనే 7వ శతాబ్దానికి చెందిన ఏకైక పురాతన కూర్మనాథ ఆలయాన్ని మరింత అభివృద్ధి చెయ్యాల్సిన అవశ్యకత ఎంతో ఉందని రామ్మోహన్ నాయుడు అన్నారు. మొదటి విడతగా శ్వేత పుష్కరిణి, పింఢ ప్రదాన ప్రాంతంలో భవనం, పార్కింగ్ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. దీని కోసం ఇండిగో సంస్థ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ.10 కోట్లు మంజూరైనట్లు తెలిపారు.

# రైతులకు కరెంటు కష్టాలు రానివ్వం

**త్వరలో మరో మూడు సబ్‌స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ: మంత్రి సవిత**

పెనుకొండ, (చైతన్యరథం): రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి సవితమ్మ తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు రానివ్వమని అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్ఫార్మర్లు వచ్చేలా చూస్తామని తెలిపారు .పెనుకొండ పట్టణంలోని ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం నందు నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 75 మంది రైతులకు ట్రాన్స్ఫార్మర్లు జిల్లా %ాజు% సంపత్ కుమార్ గారు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని కూటమి ప్రభుత్వం అన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే నియోజకవర్గ వ్యాప్తంగా 475 ట్రాన్స్ఫార్మర్లు రైతుకు అందజేశామని తెలిపారు. త్వరలో మరిన్ని ట్రాన్స్ఫార్మర్లు అందజేస్తామన్నారు. వ్యవసాయంలో రైతులకు కరెంటు కష్టాలు లేకుండా చూడాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందన్నారు. గత కొన్ని రోజులుగా ట్రాన్స్ ఫార్మర్ల కోసం నిరీక్షిస్తున్న రైతులకు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి మంజూరు చేశామన్నారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్ల కోసం రైతులు సంవత్సరాల తరబడి విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి చూశారన్నారు. కేవలం వైసీపీ సానుభూతి పరులకు మాత్రమే ట్రాన్స్



ఫార్మర్లు వచ్చేలా అప్పుడున్న నాయకులు ఒత్తిడి తెచ్చారన్నారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలు చూడకుండా ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాకనే పెండింగ్ లో ఉన్న వారికి ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయించినట్టు వెల్లడించారు. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇంకా విద్యుత్ పరికరాలు అవసరమైన వాటిని సకాలంలో అందించాలన్నారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల మంజూరు కూడా క్రమ సంఖ్య ఆధారంగా ఇవ్వాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలుపరుస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు రైతులు చాలా ఇబ్బంది పడ్డారని డ్రిప్పులు మరియు స్ప్%శీ% క్లర్లు కూడా ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో ఇప్పటికే రెండు సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేశామని, త్వరలో మరో మూడు సబ్టేషన్ నిర్మాణంకు భూమి పూజ కూడా చేస్తామన్నారు. నిరుద్యోగ నిర్మూలనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని గతంలో అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమ రాకతో వేలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి లభిస్తోందని తెలిపారు అదేవిధంగా వైజాగ్ లో గూగుల్ హబ్ రావడంతో ప్రపంచ దేశాలన్నీ ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయని గూగుల్ హబ్ 1,33,000 కోట్ల రూపాయలతో ఆంధ్రప్రదేశ్లో పెట్టుబడి పెడుతుందన్నారు దీనివల్ల లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో 9సార్లు కరెంటు చార్జీలు పెంచారని కూటమి ప్రభుత్వంలో కరెంటు చార్జీలు పెంచబోమని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ సబ్సిడీ సోలార్ రూఫ్ టాప్ ను ఉపయోగించుకుని పర్యావరణాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు కూటమి నాయకులు కార్పొరేషన్ డైరెక్టర్లు అధికారులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా టిడ్కో ఇళ్ల పంపిణీ

## సమీక్ష సమావేశంలో అధికారులకు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశం



చిలకలూరిపేట, (చైతన్యరథం): టిడ్కో గృహా లబ్ధిదారులకు ప్రభుత్వ రాయితీ అందిన తర్వాత కూడా బ్యాంకులు వారికి మంజూరు చేయాల్సిన రుణాల్లో ఎందుకు జాప్యం జరుగుతోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. ఆదివారం ఆయన స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో టిడ్కో గృహా రుణ సమస్యలు.. మెప్మా విభాగం పనితీరుపై.. పట్టణస్థాయి బ్యాంకర్లు, మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూపేదలందరికీ ఇళ్లు నిర్మించాలనే గొప్ప ఆశయంతో గతంలో టీడీపీ ప్రభుత్వం పట్టణాల్లో టిడ్కో గృహాల నిర్మాణం చేపడితే గత ప్రభుత్వం వాటిని పాడుపెట్టి.. పేదల జీవితాలతో ఆటలాడిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గృహాల నిర్మాణం 80-90 శాతం వరకు టీడీపీ హాయాంలోనే పూర్తయినా మిగిలిన అరకొరపనులు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి మనసు రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక టిడ్కో గృహా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, ఈ నేపథ్యంలో ఇళ్లు పొందినవారిలో అధిక శాతం నివాసముండటం లేదని తెలిసిందన్నారు. గృహాల్లో నివాసముండని వారు.... బ్యాంకు రుణాలు చెల్లించని వారి నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకుంటే.. శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. టిడ్కో నివాస సముదాయాల్లో అన్ని వసతులు కల్పించినా, నివాసయోగ్యంగా ఉన్న ఇళ్లను నిరుపయోగంగా ఉంచడాన్ని ప్రభుత్వం సహించదన్నారు. ఈ సమస్య పరిష్కారం దిశగా ఇప్పటికే చర్యలు ప్రారంభమయ్యాయన్నారు. ఆ క్రమంలో నివాసముండని లబ్ధిదారులకు తక్షణమే నోటీసులు జారీ చేసి, వివరణ తీసుకోవాని, వారి సమాధానం సంతృప్తికరంగా లేకుంటే, ఇళ్లమంజూరును రద్దుచేసి ఆ గృహాలను అర్హులైన ఇతరులకు కేటాయించాలని ప్రత్తిపాటి పట్టణ గృహనిర్మాణ విభాగం అధికారుల్ని ఆదేశించారు. ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఇళ్లులేని ఉపాధ్యాయులు గతంలో తమకు పట్టణ గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని కోరారని, లబ్ధిదారులకు అవసరం లేని టిడ్కో ఇళ్లు వారికి కేటాయించే అవకాశాలపై అధ్యయనం చేయాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలో ఇంకా 509 మంది లబ్ధిదారులకు బ్యాంకులోన్లు రాలేదన్న సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి.. బ్యాంకర్లను ప్రశ్నించారు. అర్హులైన వారికి వెంటనే రుణాలు అందించాలని, ఇళ్లలో నివాసముంటేనే రుణమిస్తామనే హామీ కూడా తీసుకోవాలని సూచించారు. ఇళ్లు పొంది నివాసం లేకుండా.. రుణాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న వారి ఇళ్లు రద్దుచేసి అర్హులకు కేటాయించాలన్నారు. గృహ నిర్మాణ నిమిత్తం లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడానికి తమకు ఇబ్బందిలేదని, డాక్యుమెంట్స్ సరిగా ఉండి. సిబిల్ స్కోర్ బాగున్నవారి దరఖాస్తుల్ని వెంటనే క్లియర్ చేస్తామని, కానీ గతంలో రుణాలు తీసుకొని ఇళ్లు పొందిన వారు, వాయిదాలు చెల్లించడంలేదని బ్యాంకర్లు ఎమ్మెల్యేకు తెలియచేశారు. బ్యాంకు వాయిదాలు కట్టనివారిని నేరుగా కలిసి సమస్య తెలుసుకోవాలని ప్రత్తిపాటి గృహనిర్మాణ విభాగం సిబ్బందికి సూచించారు. కావాలనే రుణాలు చెల్లించకుండా జాప్యం చేస్తూ, ఇళ్లల్లో ఉండనివారిపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలానే నెలనెలా వాయిదాలు కడుతూ.. ఇళ్లల్లో నివాసముండని వారి నుంచి కూడా వివరణ తీసుకోవాలన్నారు. అధికారులు, సిబ్బంది తనిఖీల్లో గృహ లబ్ధిదారుల నుంచి ఎలాంటి స్పందన, సరైన వివరణ లేకపోతే 6 నెలల సమయమివ్వాలని, అప్పటికీ వారు నిబంధనల ప్రకారం నడుచుకోకుంటే వారికి కేటాయించిన గృహాలను స్వాధీనం చేసుకొని, అర్హులైన ఇతరులకు అప్పగించాలని ప్రత్తిపాటి ఆదేశించారు. టిడ్కో గృహ సముదాయంలో మొబైల్ నెట్ వర్క్ సరిగా లేదన్న సమస్యపై స్పందించిన ప్రత్తిపాటి.. స్థానిక జియో (రిలయన్స్) ప్రతినిధులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందిలేకుండా టవర్ల పరిధిలో ఫ్రీక్వెన్సీ పెంచాలని వారిని ఆదేశించారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై టెలికం కంపెనీ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సోమవారం నాటికి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. పట్టణ పేదరిక నిర్మూలనలో భాగంగా అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాల మహిళలు, యువతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ఆయావర్గాలకు చేరువ చేయాలని, అవసరమైతే ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలకు అర్థమయ్యేలా తెలియచేయాలని ప్రత్తిపాటి మెప్మా సిబ్బందిని ఆదేశించారు. పథకాల వివరాలు. వాటిద్వారా లభించే రుణం.. వడ్డీ రాయితీ.. చెల్లింపు విధానం గురించి స్పష్టంగా తెలియచేయాలన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా మెప్మా సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను పీ-4పరిధిలోకి తీసుకొచ్చి, పట్టణపరిధిలోని మార్గదర్శులతో మాట్లాడి, ఆ కుటుంబాల బాధ్యతను వారికి అప్పగించాలని ప్రత్తిపాటి మెప్మా సిబ్బందికి సూచించారు. సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మాద్దుమల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ. మురళి కృష్ణ, డిసివో శేఖర్ బాబు, మెప్మా సిఏయం అరిఫా సుల్తానా, టిడ్కో అధికారులు రాకేష్, బ్యాంక్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





# చట్టాన్ని గౌరవించడంలో సాటిలేని ముఖ్యమంత్రి చంద్రబాబు



మంగళగిరి, (చైతన్యరథం): ”కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ కొనియాడారు. ఎపి హైకోర్టులో నూతనంగా అడ్వొకేట్ గా నమోదు కాబడిన గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఏపీ హై కోర్టు ఆవరణలో బార్ కౌన్సిల్ అఫ్ ఎపి ఏర్పాటు చేసిన 35వ బ్యాచ్‌కు సంబంధించిన నూతన న్యాయవాదుల ప్రమాణ కార్యక్రమంలో ఇటీవల గుంటూరు జాగర్లమూడి చంద్రమౌళి కాలేజ్ ఆఫ్ లా లో లా కోర్సులో ఉత్తీర్ణుడైన రావిపాటి సాయి కృష్ణ శనివారం ఎపి హై కోర్టులో బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుచేసిన “ఓత్ సెర్మనీ” కార్యక్రమంలో నమోదయ్యి ప్రమాణం చేసిన అనంతరం మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీసులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి తనకు ఏపీ హై కోర్టు అడ్వొకేట్‌గా గుర్తిస్తూ బార్ కౌన్సిల్ ప్రదానం చేసిన ధ్రువపత్రాన్ని చూపి ముఖ్యమంత్రివర్యులు చేతుల మీదగా అందుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణను అభినందించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గతంలో అప్పటి ప్రభుత్వం నియంతృత్వ అణిచివేత విధానాలలో భాగంగా తనపైన ఎన్నో అక్రమ కేసుల బనాయించారని అంతటితో ఆగకుండా ఏపీ సిఐడి విభాగాన్ని సైతం తనపైన వాడి ఎటువంటి పోస్టు పెట్టకపోయినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి పైన పోస్టు పెట్టినట్లు అక్రమ కేసు బనాయించి విచారణ పేరుతో తనను ఇంట్లో వారిని సైతం ఇబ్బంది పెట్టారని ఆ కసితో కేసులు సెక్షన్లు వాటి స్వభావం తెలుసుకోవాలనే తలంపుతో లా చదవాలని జాగర్లమూడి చంద్రమౌళి లా కాలేజీ లో జాయిన్ అయ్యి ఇటీవల ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.రెండేళ్ల క్రితం వరకు పార్టీ నేతలు,కార్యకర్తలు,ప్రజాసంఘాలు, మీడియా ప్రతినిధులు ఎవరి పైన అక్రమ కేసులు బనాయించినా అండగా నిలిచానని తరువాత ఏర్పడ్డ కూటమి ప్రజా ప్రభుత్వంలో పాలకులు న్యాయస్థానాలు చట్టాల పట్ల ప్రజలకు గౌరవం పెరిగేలా పరిపాలన అందించటం గొప్ప పరిణామం అని ఇకపైన విధాన న్యాయవాదం చేస్తూ సామాన్య అమాయక ప్రజల సమస్యలు గొంతుకై నా వంతు రాజ్యాంగ విలువలు కాపాడుతూ న్యాయస్థానాన్ని గౌరవిస్తూ ప్రజానీకానికి చట్టాల ప్రాముఖ్యత న్యాయస్థానాల విలువ తెలియజేసేలా ముందుకు వెళ్తానని సాయి కృష్ణ తెలియజేసారు.

# ఆసుపత్రి సంఘటనపై విష ప్రచారాలు నమ్మొద్దు

## స్పందించిన దేవదాయ శాఖామంత్రి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు, (చైతన్యరథం): ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్యతో రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు వస్తున్న వార్తలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఆదివారం మంత్రి ఆదేశాలతో ఆర్డీఓ బి పావని, డిఎస్పి కే వేణుగోపాల్, కూటమి నాయకులు ఆసుపత్రిని పరిశీలించారు. శనివారం రాత్రి విద్యుత్ సమస్య తలెత్తిందంటూ.. రోగులు చంటి బిడ్డలు చాలా ఇబ్బందులు పడ్డారనే వార్త మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దృష్టికి వెళ్ళింది. దీనిపై స్పందించిన మంత్రి ఇటు అధికారాయంత్రంగాన్ని అటు కూటమి నాయకులను పరుగులు పెట్టించారు. ఆదివారం ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు, నాయకులు జిల్లా ప్రభుత్వాసుపత్రిని పరిశీలించారు. జనరేటర్ పనితీరును స్వయంగా సిబ్బందిచే ఆన్ చేసి పరిశీలించారు. అనంతరం హాస్పిటల్ లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. కేవలం 10 నుంచి 15 నిమిషాలు మాత్రమే విద్యుత్ ఆగిందని, తమకే సమస్య తలెత్తలేదని రోగులు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్చార్జి సూపరింటెండెంట్ మునికృష్ణ మాట్లాడుతూ విద్యుత్ లో వోల్టేజ్ వల్ల సమస్య తలెత్తిందని, పది నిమిషాల్లోనే జనరేటర్ స్టార్ట్ చేశారని, ఎలాంటి సమస్య లేదని తెలిపారు. టిడిపి పట్టణ అధ్యక్షులు చంద్రారెడ్డి మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచన మేరకు ఆసుపత్రిని పరిశీలించామన్నారు. ఎలాంటి సమస్య లేదని ఆయన తెలిపారు. వర్షం కారణంగా జనరేటర్ వేయడం ఆలస్యమైందని పేర్కొన్నారు. బిజెపి జిల్లా నాయకులు కుడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఆనం రామనారాయణ రెడ్డి ఆసుపత్రిని ఏర్పాటు చేశారని, ప్రస్తుతం దీనిని 150 పడకలకు విస్తరించేందుకు ఆయన ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ఎప్పటికప్పుడు ఇక్కడ జరుగుతున్న విషయాలను తెలుసుకుంటున్నారని ఆయన వివరించారు. రోగులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు ఆసుపత్రి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు వారు చెప్పారు. సీఐ గంగాధర్, స్థానిక అధికారులు, టిడిపి నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, బిజెపి టౌన్ అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎం చంద్రబాబు భరోసా

## 57 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కావలి ఎమ్మెల్యే



కావలి, (చైతన్యరథం): వివిధ వ్యాధులపై చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కావలి నియోజకవర్గం లోని 696 మంది కి ఇప్పటి వరకు రూ. 6,17,48,841 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇచ్చామని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చెప్పారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో 57 మంది లబ్ధిదారులకు రూ. 37,22,710 చెక్కులు అందజేశారు. రాష్ట్రంలోనే సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో కావలి ప్రథమన్నారు. వైద్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారు. మొత్తం 1000 అప్లికేషన్లు వచ్చాయని వాటిలో ఇప్పటివరకు 696 మందికి ఇచ్చామన్నారు. మిగిలిన వారికి కూడా త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి కావలి నియోజకవర్గంలోని అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలు కంటే ఎక్కువ పథకాలు ఇస్తున్నారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీలో ప్రథమ స్థానం లో ఉందన్నారు.

# కొత్త ఉపాధ్యాయులకు అభినందనలు

గోపాలపురం, (చైతన్యరథం): దేవరపల్లిలో డీఎస్సీ ద్వారా నూతనంగా నియమితులైన గోపాలపురం నియోజకవర్గానికి సంబంధించిన ప్రభుత్వ ఉపాధ్యాయులకు సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను అభినందిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తగ్గ తనయుడిగా, దూరదృష్టితో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తున్నారని గర్వంగా చెబుతున్నానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా అర్హతలకు ప్రాధాన్యం, పరీక్షా విధానంలో పారదర్శకత, మరియు నియామకాల్లో న్యాయం సాధించడం ద్వారా విద్యా రంగంలో లోకేష్ గారు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. టెక్నాలజీ, పరిశ్రమల, ఉపాధి రంగాలలో ఆయన చూపిస్తున్న దూరదృష్టి రాష్ట్రాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టేలా ఉంది.గూగుల్ వంటి గ్లోబల్ కంపెనీలను రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించడం ఆయన నాయకత్వానికి నిదర్శనం.ప్రతి అర్హుడికి అవకాశం కల్పించాలనే నిబద్ధతతో నారా లోకేష్ ముందుకు సాగుతున్నారన్నారు.



# నిరుద్యోగులను ఆదుకున్న మంత్రి లోకేశ్

## మెగా డీఎస్సీ విజేతలకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రతేక సన్మానం



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ నుంచి మెగా డీఎస్సీకి ఎంపికైన 75 మందిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేకంగా ఆహ్వానించి, సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డీఎస్సీని మరచిపోయిందన్నారు ఇచ్చిన మాట ప్రకారం నిర్వహించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి భారీ పరిశ్రమలు యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. డీఎస్సీ నిర్వహణలో కీలకపాత్ర పోషించిన నారా లోకేష్‌కు నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాలనా వికేంద్రీకరణతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచమంతటా కూడా విశాఖపట్నం ఎక్కడ అని చూసే విధంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌దేనన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని భారీ పరిశ్రమలు రాబోతున్నాయన్నారు. మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో కనకదాసు జయంతి

## మంత్రి సవితను కోరిన కురబనేతలు

పెనుకొండ,చైతన్యరథం):పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మను కురుబ సంగం నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కురుబల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు రాష్ట్ర స్థాయి అధికారిక జయంతిని అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం లో నిర్వహించాలని మంత్రి సవితకు విన్నపించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత సంవత్సరంలో అనంతపురం కేంద్రంలో జరిపామన్నారు. వచ్చే అధికారిక జయంతిని కర్నూలు లో నిర్వహించాలని కర్నూల్ కురుబ సంగం నాయకులు కోరుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియపరిచారు.



# పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి చంద్రబాబు

## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం):ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పెనుకొండ నియోజకవర్గంలో 17 మంది లబ్దిదారులకు 8,19,149 రూపాయలు చెక్కులను అ మంత్రి సవిత అంద చేశారు. మొత్తం 17 మంది లబ్ధిదారులకు 8,19,149 ( ఎనిమిది లక్షల 19 వేల నూట నలబై తొమ్మిది రూపాయలు ) మంత్రి సవిత చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో సీఎంఆర్ఎఫ్ సహాయం మాకు నిజమైన భరోసాగా నిలిచింది. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న మా కుటుంబాలకు ఇది ఆశాకిరణంగా మారింది. ఈ సహకారం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు నాయుడుకు, కూటమి ప్రభుత్వానికి, మంత్రి సవితమ్మ ధన్యవాదాలు తెలిపారు.



విజయవాడ కృష్ణమ్మ తీరంలో పర్యాటకం తిరిగి ప్రారంభమైంది. రెండు నెలల తర్వాత భవానీ ద్వీపం తిరిగి సందర్శకులకు అందుబాటులోకి వచ్చింది. భారీ వర్షాలు, కృష్ణానది ఉధృతి కారణంగా భవానీ ఐల్యాండ్లో పర్యాటకాన్ని కొన్ని రోజులుగా నిలిపివేసిన విషయం తెలిసిందే.

# కోలాహలంగా కొత్త ఉపాధ్యాయులకు సన్మానం, సత్కారం

## అభినందనలు అందజేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



అనపర్తి, (చైతన్యరథం): అనపర్తి ఫంక్షన్ హాల్ లో అనపర్తి నియోజకవర్గం నుండి డీఎస్సీ 2025" ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 89 మంది ఉపాధ్యాయులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు అభినందించి, వారిని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇక్కడ నూతనంగా ఉపాధ్యాయులు అయిన అందరికీ కూటమి ప్రభుత్వం దీపావళి కానుక వారం రోజులు ముందుగానే ఇచ్చిందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత డీఎస్సీ నిర్వహణ ఏవిధంగా జరిగిందో మీ అందరికీ తెలుసు. గతంలో నందమూరి తారక రామారావు రెండో దఫా ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా డీఎస్సీ నిర్వహించారన్నారు. ఆ తర్వాత వరసగా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా అనేక సంవత్సరాల పాటు డీఎస్సీ నిర్వహించారన్నారు. 2018 లో కూడా ఆయన నిర్వహించారు కానీ ఆ తర్వాత దాదాపు ఆరు సంవత్సరాలపాటు నిర్వహణ జరగలేదు. ఈ విధంగా ఏదైతే అవసరం ఉందో ప్రజలకి అవన్నీటిని సమకూర్చడం కోసం ఇవాళ శక్తివంచన లేకుండా ఇవాళ ముగ్గురు నాయకులు కలిసి ప్రయత్నం చేస్తా ఉన్నారు తప్పనిసరిగా మీ అందరూ దానికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను. ముఖ్యంగా గతంలో ఎన్టీ రామారావుకు ముందు ఉపాధ్యాయ ఉద్యోగం అంటే బతకలేక బడిపంతులు అనేవారు మొట్టమొదటిసారిగా రామారావు ఉపాధ్యాయులను గౌరవించాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున వారికి జీతాలు పెంచి వారి గౌరవాన్ని పెంచారు ఆ తర్వాత చంద్రబాబు నాయుడు వచ్చిన తర్వాత బదిలీల్లో పారదర్శక విధానం అమలు చేస్తూ ఉపాధ్యాయులు ఉద్యోగాలలో ట్రాన్స్ఫర్స్ కోసం ఎవరి దగ్గరా చేయి చాపకూడదు ఎవరు వద్దా తలదించుకోకూడదు వారి వృత్తి గౌరవప్రదమైన వృత్తి కాబట్టి వారి గౌరవాన్ని కాపాడాలని ఉద్దేశంతో పారదర్శకంగా ట్రాన్స్ఫర్స్ చేపట్టిన సంగతులు కూడా ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నానన్నారు. ఈ విధంగా గతంలో ఎన్టీ రామారావు తర్వాత చంద్రబాబునాయుడు, ఇవాళ లోకేష్ పవన్ కళ్యాణ్ అందరూ కూడా ఉపాధ్యాయ వృత్తిని గౌరవిస్తూ ఉపాధ్యాయున్ని గౌరవిస్తూ పెద్ద ఎత్తున మీ అందరికీ సహకారం అందిస్తూ ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. ఆ విషయాన్ని మీరు అర్థం చేసుకొని ఇవాళ ఏదైతే కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలు ప్రపంచంలో సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులు సమాజానికి మనం ఏ విధంగా ఉపయోగపడాలనే విషయాలు ఇవన్నీ కూడా విద్యార్థులకు బోధించాల్సిన అవసరం ఉంది ప్రతిరోజు మీరు నిత్య విద్యార్థిలా ఉండి విద్యార్థికి పాఠ్యాంశాలు బోధించాలని కూడా ఈ సందర్భంగా అందరికి తెలియజేసుకుంటూ ఇవాళ మన నియోజకవర్గంలో 89 మంది ఈ డీఎస్సీలో ఉద్యోగాలు పొందారు వారందరినీ అభినందించాలి వారి కుటుంబ సభ్యులతో మమేకం కావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. 2018 ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి నేను వచ్చిన తర్వాత వారం రోజుల్లో మెగా డీఎస్సీ నిర్వహించి మీ అందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాను ఉద్యోగాలు ఇస్తానని ఒక తప్పుడు వాగ్దానం చేసి ఆ వాగ్దాన బగ్నాన్ని ఐదు సంవత్సరాలు కొనసాగించడం జరిగిన సంగతి కూడా మీ అందరికీ తెలుసన్నారు. తర్వాత 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబునాయుడు ఒక స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మొట్టమొదటి తొలి సంతకం డీఎస్సీ నిర్వహణ పైన పెడతాను అని వారు స్పష్టమైన హామీ ఇచ్చి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత అధికారికంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మొట్టమొదటిగా డీఎస్సీ ఫైల్ పైన సంతకం పెట్టిన సంగతి గుర్తు చేశారు.

# అసత్య ప్రచారాలు చేసే వారిని కాలర్ పట్టుకుని నిలదీయండి

## కార్యకర్తలకు, నాయకులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు



రాప్తాడు, (చైతన్యరథం): వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని.. ఇలాంటి వారిని కాలర్ పట్టుకుని నిలదీయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టీడీపీ నాయకులకు సూచించారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలో మొత్తం 64 మంది లబ్దిదారులకు గాను 31 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఇప్పటి వరకు రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాల నుంచి సుమారు 870 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారని.. వీరిలో 595మందికి 16 విడతల్లో రూ. 5.50 కోట్లు మంజూరైందన్నారు. ఇందులో రాప్తాడు నియోజవర్గంలో 429 మందికి 4.20కోట్ల రూపాయలు, ధర్మవరం నియోజకవర్గంలో 166 మందికి 1.30కోట్లు పంపిణీ చేశామన్నారు. ఎల్ఓసీ ద్వారా 8మందికి 31లక్షలు రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. చంద్రన్న ప్రమాద బీమా ద్వారా 11మందికి 52లక్షల రూపాయలు మంజూరు చేసినట్టు చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కనీసం కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ఇవ్వలేదన్నారు. ఇది స్వయంగా వారి పార్టీ నాయకులే చెబుతున్నారన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఆరోగ్యం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు డబ్బు గురించి చూడటం లేదన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూస్తున్నారన్నారు. మరోవైపు సభ్యత్వ నమోదు చేసుకున్న టీడీపీ కార్యకర్తల కుటుంబాల వారికి అనుకోని ప్రమాదం ఏదైనా జరిగిదే 5లక్షల రూపాయల సాయం అందుతోందన్నారు. నియోజకవర్గంలో గత 16నెలలుగా ఇలాంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుంటే.. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డితో పాటు వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్టు విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళ అని కూడా చూడకుండా మాట్లాడుతుంటే.. మనం మౌనంగా ఉండటం సరికాదన్నారు. వైసీపీ నాయకులు చెప్పే ప్రతిమాటకు ధీటైన సమాధానం ఇవ్వాలన్నారు. 900ఎకరాలు కబ్జా అంటూ ప్రకాష్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారని.. దీనికి ఒక్క ఆధారమైన చూపించగలరా అని సవాల్ విసిరారు. ఇలాంటి అనేక అసత్యాలు తనతో పాటు శ్రీరామ్ పై ప్రచారం చేస్తున్నారన్నారు. దీనిపై ప్రతి టీడీపీ నాయకుడు, కార్యకర్త స్పందించాలన్నారు. పరిటాల కుటుంబం ఒకరికి ఇచ్చేదే కానీ.. తీసుకునేది కాదన్న వాస్తవాన్ని చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. నోరు ఉంది కదా.. ఏది మాట్లాడినా చెల్లుతుందనుకుంటే.. దానికి తగిన మూల్యం కూడా చెల్లించుకోక తప్పదని ఎమ్మెల్యే సునీత వార్నింగ్ ఇచ్చారు. 900ఎకరాలు కాదు.. కనీసం 9అడుగులు తాము ఆక్రమించినట్టు చూపించు అని సవాల్ విసిరారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని నీలాగా నీ సోదరుల్లాగా అక్రమంగా, దౌర్జన్యంగా సంపాదించుకునే తీరు మాదికాదన్నారు. ఐదేళ్ల పాటు దోపిడీ చేసిన డబ్బుతో హైదరాబాద్, బెంగళూరులో ఆస్తులు పోగేసి.. మళ్లీ ఇక్కడికొచ్చి ఇళ్లు లేదంటూ పేద అరుపులు అరుస్తున్నారని విమర్శలు చేశారు. అంతా నీలాగా అక్రమంగా సంపాదిస్తారనుకోవద్దంటూ ప్రకాష్ రెడ్డికి హితవు పలికారు.

## దీపావళి వేళ..

# ప్రమాదకర స్థాయిలో ఢిల్లీ వాయు కాలుష్యం



న్యూఢిల్లీ: దీపావళి వేళ.. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతుంది. హస్తినలో ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. రోజురోజుకూ పెరుగుతున్న కాలుష్యంతో వాయు నాణ్యత (ఏక్యూఐ) భారీగా పడిపోయింది. స్థానికంగా వాయు నాణ్యత సూచీ దిగజారడంతో అనేక ప్రాంతాల్లో ఇది 400ల మార్కును దాటింది. ఇది అత్యంత తీవ్రమైన కాలుష్య కేటగిరిలోకి వస్తుంది. పండగ వేళ రాజధానిలో వాయు నాణ్యత భారీగా పడిపోవడంతో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు (సీపీసీబీ) ఆందోళన వ్యక్తం చేసింది. అక్షరధామ్ ప్రాంతంలో వాయు నాణ్యత 426గా నమోదు అయ్యింది. ఈ సీజన్లో నగరంలో ఇదే అత్యధిక కాలుష్య స్థాయి అని సీపీసీబీ వెల్లడించింది. ఆనంద్ విహార్ ప్రాంతం 418 ఏక్యూఐతో తర్వాతి స్థానంలో ఉంది.

వాయు కాలుష్యాన్ని అరికట్టేందుకు ఇండియా గేట్ వద్ద వాటర్ స్ప్రింక్లర్లను మోహరించినట్లు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతంలో ఆదివారం ఉదయం వాయు నాణ్యత 269గా నమోదైనట్లు వివరించారు. హస్తినలోని 38 వాయు పర్యవేక్షణ కేంద్రాలలో 9 ఇప్పటికే అత్యంత పేలవమైన కేటగిరిలోకి వచ్చాయని పేర్కొన్నారు. ఆనంద్ విహార్‌లో 389, వజీర్‌పూర్ 351, జహంగీర్‌పురి 310, ద్వారక 310 ఏక్యూఐలతో అత్యంత ప్రభావిత రీజియన్ లుగా ఉన్నాయని చెప్పారు.

సిటీలో వాహన ఉద్గారాలు పెరగడంతో పటు చలికాలం కూడా తోడవగా కాలుష్యం పెరుగుదల తీవ్రమైనట్లు అధికారులు పేర్కొన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కాలుష్య స్థాయులు తీవ్రమైన జోన్‌లోకి ప్రవేశిస్తున్నందున నియంత్రణ చర్యలను వేగవంతం చేస్తున్నామని వివరించారు.

మరోవైపు దీపావళి పండగ నేపథ్యంలో పెద్ద మొత్తంలో టపాసులు కాల్చడం, పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాల దహనం వల్ల దేశరాజధానిలో వాయు నాణ్యత మరింత క్షీణించే అవకాశం ఉన్నట్లు ఎయిర్ క్వాలిటీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థ అంచనా వేసింది. ఇది మరింత క్షీణించకుండా నిరోధించేందుకు జీఆర్‌ఏపీ-1 నిబంధనలను వెంటనే అమలు చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించింది.

# బాంబు బెదిరింపులు.. ప్రతికూల వాతావరణం

## - ఇండిగో విమానం దారిమళ్లింపు



మంగళూరు: దుబాయ్ నుంచి కర్ణాటకలోని మంగుళూరు బయల్దేరిన ఇండిగో విమానాని (6ఈ 1468)కి వరుస ఇబ్బందులు ఎదురవ్వడంతో దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి మంగళూరుకు వెళ్లాల్సిన ఇండిగో విమానం బాత్రూంలో బాంబు బెదిరింపు సందేశాలు ఉన్నట్లు ప్రయాణికులు గుర్తించారు. సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో విమానాశ్రయ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు జరిపారు. ఎటువంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో.. నకిలీ బెదిరింపులుగా ధ్రువీకరించిన అధికారులు తిరిగి విమాన ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. దీంతో స్థానిక కాలమానం ప్రకారం.. ఉదయం 11:25 గంటలకు బయల్దేరాల్సిన విమానం రెండు గంటలు ఆలస్యంగా బయల్దేరింది. అనంతరం మంగళూరు ఎయిర్‌పోర్టులో విమానాన్ని ల్యాండ్ చేసే సమయంలో ప్రతికూల వాతావరణం కారణంగా అక్కడి అధికారులు విమానం ల్యాండింగ్‌కు అనుమతించలేదు. దీంతో విమానాన్ని బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించారు. చివరికి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో విమానంలో 169మంది ప్రయాణికులు సహా సిబ్బంది ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటన వల్ల కలిగిన ఇబ్బందిపై ఇండిగో ఎయిర్‌లైన్స్ ప్రయాణికులకు క్షమాపణలు తెలిపింది. దీనిపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించింది.

# దీపాల ఖర్చు దండుగ

## - అఖిలేష్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు



లక్నో: దీపావళి పండుగను సంబరంగా జరుపుకొనేందుకు దేశం మొత్తం సిద్ధమవుతున్న వేళ సమాజ్‌వాదీ పార్టీ నేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీపోత్సవ్ సెలబ్రేషన్స్ కోసం యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం చేస్తున్న ఖర్చును నిలదీశారు. దీపావళి పండుగను క్రిస్మస్ పండుగతో పోల్చి వాళ్ల నుంచి నేర్చుకోవాలని సలహా కూడా ఇచ్చారు. లక్నోలో జరిగిన మీడియా సమావేశంలో అఖిలేష్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా నగరాల్లో ఎలా జరుపుకుంటారో చూసి ఇండియా నేర్చుకావాలన్నారు.

'రాముడి పేరు మీద మీకు ఒక సలహా ఇవ్వాలనుకుంటున్నాను. క్రిస్మస్ పండుగకు ప్రపంచంలోని నగరాలన్నీ ప్రకాశవంతంగా ఉంటాయి. ఆ లైట్లు నెలల తరబడి ఉంటాయి. మనం కొవ్వొత్తులు, దీపాలపై వృథా ఖర్చు చేయడం ఎందుకని ప్రశ్నించారు.

**విరుచుకు పడిన బీజేపీ**

దీపాలకు పెట్టే ఖర్చు వృథా అని, క్రిస్మస్‌ను చూసి నేర్చుకావాలని అఖిలేష్ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ విరుచుకుపడింది. సమాజ్‌వాదీ పార్టీ పాలనలో అయోధ్య చీకట్లలో మగ్గేదని, అయోధ్యలో రామభక్తులపై ఎస్పీ ప్రభుత్వం కాల్పులు కూడా జరిపిందని ఆ పార్టీ ప్రతినిధి షెహబాజ్ పూనావాలా ఎద్దేవా చేశారు. అయోధ్య వెలిగిపోతుంటే అఖిలేష్ యాదవ్‌కు కడుపు మండిపోతుంటుందన్నారు. అయోధ్యకు రాముడు తిరిగి వచ్చినప్పుడు విజయానికి చిహ్నంగా దీపాలు వెలిగిస్తుంటారని, చీకటిని పారద్రోలే రోజుగా లక్షలాది మంది రామభక్తుల విశ్వాసానికి దీపావళి ప్రతీక అని బీజేపీ నేత గౌరవ్ భాటియా అన్నారు.

**మండిపడిన వీహెచ్‌పీ**

విదేశీ సంస్కృతిని అఖిలేష్ ప్రోత్సహిస్తున్నారంటూ విశ్వహిందూ పరిషత్ మండిపడింది. హిందువుల కంటే క్రైస్తవులనే ఆయన ఎక్కువగా ఇష్టపడుతున్నారని, జీహాదీలు, మతమార్పిడి ముఠాలకు ఆయన దూత అని వీహెచ్‌పీ ప్రతినిధి వినోద్ బన్సాల్ ఆక్షేపించారు. దీపావళి రోజున క్రిస్మస్ లెక్చర్లు ఇవ్వడం ఏమిటి? క్రిస్మస్ మరో రెండు నెలల్లో వస్తుంది. అసలు ఇప్పుడు ఏ పండుగ జరుగుతోందో కూడా ఆయనకు తెలిసినట్టు లేదు. సనాతన వ్యతిరేక భావజాలాన్ని ఆయన ఎప్పుడు వదిలించుకుంటారని నిలదీశారు.

## ఢిల్లీ సీఎంపై దాడి కేసు..

# నిందితుడిపై 400 పేజీల ఛార్జిషీట్



న్యూఢిల్లీ: ఈ ఏడాది ఆగస్టులో ఢిల్లీ సీఎం రేఖాగుప్తాపై దాడికి పాల్పడిన కేసులో నిందితుడు సకారియా రాజేష్‌భాయ్ ఖిల్జీ భాయ్ (41)పై కోర్టులో దాదాపు 400 పేజీల అభియోగపత్రాన్ని ఢిల్లీ పోలీసులు దాఖలు చేసినట్లు సమాచారం. రాజేష్‌భాయ్‌తో పాటు అతడి స్నేహితుడు సయ్యద్ తహ్సిన్ రజాపై వివిధ అభియోగాల కింద ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఢిల్లీలో వీధి కుక్కలను సంరక్షణ కేంద్రాలకు తరలించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను సమర్థించారన్న కారణంతో సీఎం రేఖాగుప్తాపై నిందితుడు కోపం పెంచుకున్నట్లు ఛార్జిషీట్లో పేర్కొన్నారు. 40 మందికిపైగా సాక్షుల వాంగ్మూలాలను అందులో పొందుపర్చినట్లు తెలుస్తోంది. ఈ అభియోగపత్రాన్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. తదుపరి విచారణను అక్టోబరు 30కి వాయిదా వేసినట్లు కోర్టు వర్గాలు తెలిపాయి.

ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు ప్రతివారం నిర్వహిస్తున్న 'జన్ సున్వాయ్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖాగుప్తాపై అప్పట్లో దాడి జరిగింది. ఫిర్యాదుదారు ముసుగులో వచ్చిన నిందితుడు.. పత్రాలను అందిస్తూ.. సీఎంపై ఒక్కసారిగా దాడికి తెగబడ్డాడు. తక్షణమే భద్రతా సిబ్బంది జోక్యం చేసుకొని అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో అతడిని మరో నిందితుడు సయ్యద్ సాయం చేశాడని, కొంత డబ్బు కూడా పంపించాడని పోలీసులు తెలిపారు. ఇది తనపై జరిగిన దాడి మాత్రమే కాదని.. ఢిల్లీకి సేవ చేయాలనే, ప్రజాసంక్షేమం కోసం పనిచేయాలనే తన సంకల్పంపై జరిగిన పిరికి ప్రయత్నంగా సీఎం రేఖాగుప్తా పేర్కొన్నారు.

# ఏకబిగిన 25 గంటలపాటు దోశెలు

## నాగ్‌పూర్ చెఫ్ వరల్డ్ రికార్డు



నాగ్‌పూర్: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ప్రఖ్యాత చెఫ్ విష్ణు మనోహర్ 25గంటల పాటు దోసెలు వేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాలో స్థానం సంపాదించుకున్నారు. అమరావతిలో పాత బైపాస్‌లో ఉన్న గున్వంత్ లాన్‌లో శనివారం ఉదయం 7గంటల నుంచి దోసెలు వేయడం ప్రారంభించిన విష్ణు ఆదివారం ఉదయం 8గంటల సమయం వరకు 15,773 దోసెలు వేసి రికార్డు సృష్టించాడు. దీంతో గతేడాది తాను నెలకొల్పిన రికార్డును ఆయనే బద్దలుకొట్టి.. సరికొత్త వరల్డ్ రికార్డును సృష్టించాడు.

ఈ కార్యక్రమాన్ని ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా నిర్వాహకులు పర్యవేక్షించారు. కాగా ఇప్పటి వరకు విష్ణు మనోహర్ ఈ విధంగా తన స్టైల్లో వంటల్లో ప్రయోగాలు చేస్తూ.. 30 రికార్డులు నెలకొల్పారు. ప్రస్తుత నెలకొల్పిన రికార్డుతో వాటి సంఖ్య 31కి పెరిగింది. గతేడాది నాగ్‌పూర్‌లో 24 గంటల పాటు దోసెలు వేసి రికార్డు సాధించానని.. ఇప్పుడు అమరావతిలో 25 గంటలు పాటు దోసెలు వేశానని చెఫ్ విష్ణు మనోహర్ తెలిపారు. భవిష్యత్తులో పుణె, హైదరాబాద్, కాన్పూర్, శంభాజీ నగర్లలో ఒక్కో గంట పెంచుతూ దోసెలు వేసి రికార్డు సాధిస్తానని అన్నారు.

### మహిళల వన్డే ప్రపంచ కప్‌లో..

# భారత్‌కు వరుసగా మూడో ఓటమి

**- ఇంగ్లాండ్‌తో పోరాడి ఓడిన టీమిండియా**
**- సెమీస్‌కు ఇంగ్లాండ్, భారత్ అవకాశాలు సంక్లిష్టం**




మహిళల వన్డే ప్రపంచ కప్‌లో సెమీస్ అవకాశాలను భారత్ మరింత సంక్లిష్టం చేసుకుంది. భారత జట్టుకు వరుసగా మూడో ఓటమి ఎదురయింది. ఆదివారం ఇండోర్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తుది వరకూ పోరాడిన భారత్ 4 పరుగుల తేడాతో ఓటమి పాలయింది. 289 పరుగుల లక్ష్య ఛేదనలో స్మృతి మంధాన (88: 94 బంతుల్లో 8 ఫోర్లు), హర్మన్ ప్రీత్ కౌర్ (70: 70 బంతుల్లో 10 ఫోర్లు), దీప్తి శర్మ ( 50: 57 బంతుల్లో 5 ఫోర్లు) రాణించటంతో ఇక దశలో విజయం ఖాయమనిపించినా వెంటవెంటనే వికెట్లు కోల్పోయి చివరికి 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 284 పరుగులు చేసి తృటిలో మ్యాచ్‌ను చేజార్చుకుంది. ఈ విజయంతో 9 పాయింట్లతో ఇంగ్లాండ్ సెమీస్‌కు చేరుకుంది.

భారత్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ ప్రతీకా రావల్ (6) త్వరగానే నిష్క్రమించింది. నిలకడగా ఆడిన హర్లీన్ డియోల్ (24: 31 బంతుల్లో 5 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయింది. దీంతో భారత్ 42 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో మంధాన, హర్మన్ ప్రీత్ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 125 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసి గెలుపుపై ఆశలు కలిగించారు. హర్మన్ నిష్క్రమించినా దీప్తిశర్మతో కలిసి మంధాన స్కోరును ముందుకు నడిపించింది. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 67 పరుగులు జోడించారు. అయితే 41వ ఓవర్ రెండో బంతికి మంధాన అవుట్ అయిన తరువాత భారత్ స్కోరు వేగం మందగించింది. సాధించాల్సిన రన్‌రేట్ అంతకంతకూ పెరిగిపోయింది. చివరి రెండు ఓవర్లలో 23 పరుగులు అవసరం కాగా లారెన్ బెల్ వేసిన 49వ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆఖరి ఓవర్‌లో 14 పరుగులు చేయాల్సి ఉండగా లిన్సే స్మిత్ వేసిన ఆ ఓవర్‌లో 9 పరుగులు మాత్రమే రావటంతో భారత్ 4 పరుగుల తేడాతో ఓటమిపాలయింది.

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్.. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 288 పరుగులు చేసింది. వనడౌన్ బ్యాటర్ హీథర్ నైట్ (109: 91 బంతుల్లో 15 ఫోర్లు, 1 సిక్స్) శతకొట్టగా.. ఓపెనర్ అమీ జోన్స్ (56, 68 బంతుల్లో 8 ఫోర్లు) అర్ధ శతకం చేసింది. నాట్ సీవర్ బ్రంట్ (38), టామీ బ్యూమాంట్ (22), షార్లెట్ డీన్ (19 నాటౌట్), సోఫియా డంబ్లీ (15) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ చివరి ఆరు ఓవర్లలో 42 పరుగులు చేసి ఐదు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ నాలుగు, శ్రీచరణి 2 వికెట్లు పడగొట్టారు.

వరుసగా మూడు పరాజయాలు చవిచూసిన భారత్ సెమీస్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ గెలిచినా ఇతర జట్ల ఫలితాలపై భారత్ సెమీస్ అవకాశాలు ఆధారపడిఉన్నాయి.

## చేతులెత్తేసిన బ్యాటర్లు

**ఓడిన భారత్.. తొలి వన్డేలో ఆసీస్ విజయం**



ఆస్ట్రేలియా పర్యటనను భారత్ ఓటమితో ఆరంభించింది. మూడు వన్డేల్లో భాగంగా ఆదివారం పెర్త్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియాపై ఆసీస్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా.. నిర్ణీత 26 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 136 పరుగులు చేసింది. మ్యాచ్‌కు వాన పలుమార్లు ఆటంకం కలిగించడంతో ఆటను అంపైర్లు 26 ఓవర్లకు కుదించారు. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఆస్ట్రేలియాకు 131 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా.. 21.1 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (46 నాటౌట్.. 52 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సలు), జోష్ ఫిలిప్ (37 రన్స్.. 29 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలు) చెలరేగి ఆడారు. అర్ష్ దీప్, అక్షర్, సుందర్ తలో వికెట్ తీసుకున్నారు. రెండో వన్డే గురువారం (అక్టోబర్ 23) జరగనుంది.

టాస్ ఓడి.. తొలుత బ్యాటింగ్ కు దిగిన టీమిండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. 25 పరుగులకే 3 కీలక వికెట్లను భారత్ కోల్పోయింది. విరాట్ కోహ్లీ డకౌట్ కాగా.. రోహిత్ శర్మ 8 పరుగులు, శుభ్‌మన్ గిల్ 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరారు. వన్డే జట్టుకు నూతన సారథిగా వచ్చిన శుభ్‌మన్ గిల్ (10) ఇబ్బంది పడ్డాడు. ఒత్తిడికి గురై అనవసరంగా లెగ్ సైడ్ వెళుతున్న బంతిని ఆడి వికెట్ సమర్పించాడు. వన్డేల్లో తొలిసారి ఈ టాప్ 3 బ్యాటర్లు తక్కువ పరుగులు చేయడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో 18 పరుగులే చేయగా.. అంతకుముందు 2023లో పాక్‌పై 25 పరుగులు (రోహిత్ 11, గిల్ 10, కోహ్లీ 4) చేశారు. కేఎల్ రాహుల్ (38) టాప్ స్కోరర్ కాగా.. అక్షర్ పటేల్ (31), నితీశ్ రెడ్డి(19) ఫర్వాలేదనిపించారు. శ్రేయస్ అయ్యర్ (11), వాషింగ్టన్ సుందర్ (10), పరుగులు చేశారు. ఆస్ట్రేలియా బౌలర్లలో హేజిల్‌వుడ్, మిచెల్ ఓవెన్, కునెమన్ రెండేసి వికెట్లు పడగొట్టగా.. మిచెల్ స్టార్క్, నాథన్ ఎలిస్‌కు చెరో వికెట్ దక్కింది. మొత్తంగా తొలి వన్డేను భారత్ పేలవంగా ప్రారంభించడంతో క్రికెట్ అభిమానులు తీవ్రంగా నిరుత్సాహం చెందారు. ఈ ఏడాది వన్డేల్లో భారత్‌కు ఇది తొలి ఓటమి. వరుసగా ఎనిమిది విజయాల తర్వాత టీమిండియా పరాజయం చవిచూసింది.

## నిరాశపర్చిన దిగ్గజాలు

**- రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శన**



ఆస్ట్రేలియాతో జరిగిన తొలి వన్డేలో అందరి దృష్టి వారిద్దరి పైనే ఉంది. మరోవైపు వారి భవిష్యతును నిర్ణయించే సిరీస్ ఇది. అలాంటి సమయంలో గొప్ప ప్రదర్శన చేసి తమపై వచ్చే విమర్శలను తిప్పికొట్టాలి. అయితే, ఆ స్టార్ ఆటగాళ్లు పునరాగమనంలో తేలిపోయారు. పేలవ ప్రదర్శనతో అభిమానులను తీవ్రంగా నిరాశ పరిచారు. వారే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌తో సుదీర్ఘ కాలం అనంతరం మైదానంలోకి దిగిన ఈ స్టార్ క్రికెటర్లు పెర్త్ మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యారు.

**చెలరేగుతారనుకుంటే..**

టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన టీమ్ ఇండియాకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన రోహిత్ (8) పేలవ ప్రదర్శనతో వెనుదిరిగాడు. తన శైలికి భిన్నంగా షాట్లు ఆడటంలో ఇబ్బందులు పడ్డాడు. స్టార్క్ వేసిన తొలి ఓవర్లో ఒకటే పరుగు తీసిన రోహిత్.. ఆ తర్వాత మూడో ఓవర్లో ఒక ఫోర్ మాత్రమే కొట్టాడు. అనంతరం హేజిల్ వుడ్ బౌలింగ్లో బంతి ఎడ్జ్ తీసుకుని రెన్షా చేతుల్లోకి వెళ్లటంతో అవుటయ్యాడు. దీంతో 14 బంతులు ఆడిన రోహిత్ వెనుదిరిగాడు. కెప్టెన్సీ భారం లేని ప్రస్తుత సమయంలో దూకుడుగా ఆడి టీమ్ ఇండియాకు అదిరే ఆరంభాన్ని ఇస్తాడని అందరూ ఆశించారు. అయితే రోహిత్ ఇలా తీవ్రంగా నిరాశపరచడం అతడి వన్డే భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపేదే.

ఇక మరో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆట మరీ దారుణంగా ఉంది. చాలా కాలం అనంతరం మైదానంలో అడుగు పెట్టిన విరాట్.. 8 బంతులు ఎదుర్కొని డకౌట్ గా వెనుదిరిగాడు. మరోసారి తన బలహీనతను చాటుకొని మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్ బంతిని కెలికి ఔట్ కావడం గమనార్హం.

టీమిండియా కంటే ఈ వన్డే సిరీస్ రోహిత్–కోహ్లీలకు ఎంతో కీలకమేనన్న విషయం అందరికీ తెలిసిందే. ఎందుకంటే టెస్టులు, టీ 20లకు వీడ్కోలు పలికిన వీరు కేవలం వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నారు. 2027 వన్డే ప్రపంచకప్ లో ఆడాలన్న వీరి ఆశలు సజీవంగా నిలవాలంటే నిలకడగా రాణించాలి. సుదీర్ఘ కాలం అనంతరం అంతర్జాతీయ క్రికెట్ ఆడుతున్న వీరు.. తమ పునరాగమనాన్ని గొప్పగా చాటుకోవాల్సి ఉంది. అయితే.. అలా ఆరంభంలోనే పేలవ ప్రదర్శన. చేయడంతో.. వీరి వన్డే భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపనుంది. ఈ తరహా ప్రదర్శనలు కనబరిస్తే భారత జట్టులో చోటు గల్లంతే అని చెప్పుకోవాలి.

## ఆస్ట్రేలియా గడ్డపై తొలిసారి..

## కోహ్లీ డకౌట్



ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ లో భాగంగా ఆదివారం పెర్త్ లో జరిగిన తొలి వన్డేలో సుధీర్ఘ విరామం తర్వాత టీమిండియాలోకి రీఎంట్రీ ఇచ్చిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తీవ్రంగా నిరాశపర్చాడు. తొలి మ్యాచ్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన కోహ్లీ డకౌట్‌గా వెనుదిరిగాడు. 8 బంతులాడి కోహ్లీ మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో కూపర్ కొన్నోల్లీ స్టన్నింగ్ క్యాచ్‌కు పెవిలియన్ చేరాడు. 224 రోజుల తర్వాత భారత్ తరఫున బరిలోకి దిగిన కోహ్లీ ఖాతా తెరవకుండానే ఔట్ కావడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది.

ఎంతో ఆశగా ఎదురు చూసిన అభిమానులను కింగ్ కోహ్లీ తీవ్ర నిరాశపరిచాడు. 8 బంతులు ఆడిన కోహ్లీ తన పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ త్వరగా ఔట్ కావడంతో క్రీజులోకి వచ్చిన కోహ్లీ ఇన్నింగ్సును చక్కదిద్దుతాడని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను కోహ్లీ తారుమారు చేశాడు. తను ఎదుర్కొన్న తొలి బంతి నుంచే అతడు ఇబ్బంది పడుతూ కన్పించాడు. వరుసుగా ఏడు బంతుల్లో సింగిల్ రన్ కూడా రాకపోవడంతో విరాట్‌పై ఒత్తడి పెరిగింది. ఈ క్రమంలో 7 ఓవర్ వేసిన మిచెల్ స్టార్క్ తొలి బంతిని ఆఫ్ స్టంపునకు వెలుపుల లెంగ్త్ డెలివరీగా సంధించాడు. ఆ బంతిని కోహ్లీ డ్రైవ్ ఆడాలని ప్రయత్నించాడు. అయితే షాట్ సరిగ్గా కనక్ట్ కాకపోవడంతో బ్యాక్వర్డ్ పాయింట్లో కూపర్ కొన్నోలీ అద్భుతమైన క్యాచును అందుకున్నాడు. దీంతో కోహ్లీ డకౌట్‌గా మైదానాన్ని వీడాడు.

డకౌట్ కావడంతో కోహ్లీ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. అది కూడా 13 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం గమన్వారం. ఆస్ట్రేలియా గడ్డపై వన్డేల్లో కోహ్లీ డకౌట్ కావడం ఇదే తొలిసారి. 2012 ఫిబ్రవరి 5న మెల్‌బోర్న్ వేదికగా తొలి వన్డే ఆడిన కోహ్లీ.. ఇప్పటి వరకు 30 వన్డేలు ఆడాడు. అయితే ఏ మ్యాచ్ లోనూ పరుగులు చేయకుండా ఔట్ కాలేదు. కానీ తాజా ఇన్నింగ్స్‌లోనే కోహ్లీ పరుగులు చేయకుండా వెనుదిరిగాడు.

మొత్తంగా కోహ్లీకి ఇది 39వ డకౌట్. మూడు ఫార్మాట్లలో కలిసి 551 మ్యాచ్‌లు ఆడిన కోహ్లీ 39 సార్లు పరుగుల ఖాతా తెరవకుండా పెవిలియన్ చేరాడు. ఈ చెత్త జాబితాలో జహీర్ ఖాన్(44), ఇషాంత్ శర్మ(40) కోహ్లీ కన్నా ముందు ఉన్నారు. వన్డేల్లో కోహ్లీకి ఇది 17వ డక్ కాగా.. గంగూలీ, రోహిత్ వన్డేల్లో చెరో 16 సార్లు డకౌట్ అయ్యారు. వన్డేల్లో అత్యధిక సార్లు డకౌట్ అయిన భారత ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ (463 వన్డేల్లో 20 సార్లు) కొనసాగుతున్నాడు. ఏదైమైనా 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలన్న కోహ్లీ ఆశలకు ఆ తరహా ఆటతీరు విఘాతం కలిగిస్తుంది. ఫిట్‌నెస్ పరంగా అతడికి ఎలాంటి ఇబ్బందులు లేవు. కానీ వరల్డ్ కప్ టోర్నీకి ఇంకా రెండేళ్ల సమయం ఉండడంతో అప్పటివరకు అతడు ఫామ్ ఎలా ఉంటుందన్నది ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు యువ ఆటగాళ్ల నుంచి కోహ్లీకి తీవ్ర పోటీ ఎదురవుతోంది. దీంతో కనీసం మిగిలిన రెండు వన్డేల్లోనైనా అతడు సత్తాచాటాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కుర్రాళ్ల నుంచి, పోటీ ఎక్కువ ఉన్న ఈ సమయంలో ప్రతి మ్యాచ్‌ను అందిపుచ్చుకోవాల్సిందే.



# వసూళ్ల వేటలో 'కాంతార'

నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి హీరోగా తెరకెక్కించిన "కాంతార చాప్టర్-1" వసూళ్ల వేటలో ఇంకా దూసుకుపోతూనే ఉంది. పాన్ ఇండియా లెవెల్లో సెన్సేషనల్ హెూల్డ్‌ని ఈ సినిమా అందుకుందని చెప్పడానికి ఇదొక ఎగ్జాంపుల్.

డే వన్ నుంచే సంచలన బుకింగ్స్‌తో మొదలైన కాంతార చాప్టర్-1 జర్నీ.. విడుదలై 17 రోజులు దాటినా కూడా అదే భారీ బుకింగ్స్‌ని కొనసాగిస్తుంది. డే 17న మూడు లక్షలకి పైగా టికెట్స్ అమ్ముడుపోయినట్టుగా మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. దీనితో కాంతార ఇప్పటికీ నాటౌట్‌గా నిలిచిందని చెప్పాలి. ఇక దీపావళి రేస్‌లో కూడా మంచి వసూళ్లు ఈ చిత్రం రాబట్టే ఛాన్స్ గట్టిగా ఉందనీ అనుకోవాలి. ఇక ఈ చిత్రానికి అజనీష్ లోకనాథ్ సంగీతం సమకూర్చగా.. జైరాం, రుక్మిణి వసంత్ తదితరులు సాలిడ్ రోల్స్‌లో నటించారు. అలాగే హెూంబళే ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది.

# ఓటీటీకి 'లోక' రెడీ!



ఈ ఏడాది మలయాళ సినిమానుంచి వచ్చిన హిట్ చిత్రాల్లో హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ లీడ్ రోల్‌లో దర్శకుడు డామినిక్ అరుణ్ తెరకెక్కించిన చిత్రమే "లోక చాప్టర్-1". ఒక సరికొత్త సూపర్ హీరోగా చేసిన చిత్రం ఇండియన్ సినిమా దగ్గర మరో రేర్ సూపర్ హీరో సినిమాగా నిలిచింది. అయితే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ మంచి సస్పెన్స్‌గా మారిందని చెప్పాలి. కొన్ని రోజులు క్రితమే జియో హాట్ స్టార్ ఈ సినిమా అతి త్వరలోనే పాన్ ఇండియా భాషల్లో తీసుకొస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. కానీ డేట్ ఎప్పుడు అనేది ఇప్పటికీ సస్పెన్స్‌గానే ఉంచారు. అయితే దీనికి రెండు డేట్స్ తాజాగా వినిపిస్తున్నాయి. అక్టోబర్ 23 లేదా 31నుంచి సినిమా స్ట్రీమింగ్‌కి వచ్చే ఛాన్స్ ఉన్నట్టుగా వినిపిస్తుంది. దీనిపై అధికారిక క్లారిటీ రావాల్సి ఉంది. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం సమకూర్చగా.. దుల్కర్ సల్మాన్ నిర్మాణం వహించారు.

# ట్రైలర్ సైతం హాలీవుడ్ డయాస్‌పైనే..

హీరో మహేష్‌బాబు సినిమాను హాలీవుడ్‌స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు దర్శకుడు రాజమౌళి. సినిమాలో హీరోయిన్‌గా ప్రియాంక చోప్రా నటిస్తోంది. సినిమా నవంబర్ 16న ఫస్ట్ గ్లింప్స్, టైటిల్ అప్‌డేట్ విడుదల కానుంది. హాలీవుడ్ ఈవెంట్‌లో జేమ్స్ కామరూన్ ద్వారానే ఆ అప్‌డేట్ రిలీజ్ అవుతుందని తాజాగా టాక్. పృధ్వీరాజ్ సుకుమారన్, మాధవన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మొత్తానికి హాలీవుడ్ ప్రమాణాలతో రూపొందిస్తున్న సినిమా భారత సినీ చరిత్రలోనే అతిపెద్ద ప్రాజెక్ట్‌గా నిలవనుంది. కాగా ఆ మధ్య విజయేంద్రప్రసాద్ ఈ సినిమా కథ గురించి ఓ ఇంటర్వ్యూలో చెబుతూ.. 'నేను, రాజమౌళి ఇద్దరం దక్షిణాఫ్రికా నవలా రచయిత విల్బర్ స్మిత్‌కు పెద్ద అభిమానులం. అందుకే ఆయన పుస్తకాల ఆధారంగానే సినిమా స్క్రిప్ట్‌ను రాశాను' అంటూ చెప్పుకొచ్చారు. కాబట్టి రాజమౌళి -మహేష్ సినిమా ఒక అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఉండబోతుంది. ఈ చిత్రానికి కీరవాణి సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. విజయేంద్రప్రసాద్ కథ, దేవా కట్టా సంభాషణలు సమకూర్చారు.



# ప్రభాస్.. సర్‌ప్రైజ్‌కు ఇస్తాడట!



ప్రభాస్ స్టార్ లైనప్‌లో భారీ అంచనాలున్న సినిమా 'స్పిరిట్'. సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో వస్తున్న సినిమా ఓ పవర్‌ఫుల్ కాప్ స్టోరీగా రాబోతుంది. ఐతే, సినిమాపై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. తాజాగా ఈ సినిమాకి సంబంధించి మరో క్రేజీ న్యూస్ వినిపిస్తోంది. ఈ సినిమాలోని ఓ స్పెషల్ యాక్షన్ సీక్వెన్స్ కోసం ప్రభాస్ కొత్త గెటప్ ట్రై చేస్తాడని సమాచారం. ఈ సీక్వెన్స్‌లో ప్రభాస్ గెటప్ అండ్ సెటప్ థ్రిల్లింగ్‌గా ఉంటుందని తెలుస్తోంది. పైగా ఈ సీక్వెన్స్ సినిమా మొత్తానికే మెయిన్ హైలెట్‌గా నిలిచిపోతుందట. ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రిని తీసుకున్న విషయం తెలిసిందే. కాగా మ్యూజిక్ డైరెక్టర్ హర్షవర్ధన్ రామేశ్వర్‌తో సందీప్‌రెడ్డి మ్యూజిక్ సిట్టింగ్స్ పూర్తి చేశాడు. చిత్రాన్ని టి-సిరీస్ మరియు భద్రకాళి పిక్చర్స్ భారీస్థాయిలో నిర్మించనున్నాయి. 'స్పిరిట్' మెయిన్ కథాంశమే చాలా కొత్తగా ఉంటుందని.. సందీప్‌రెడ్డి వంగా నుంచి మరో వినూత్న సినిమా రాబోతుందన్న టాక్ అయితే ఇండస్ట్రీలో బలంగా వినిపిస్తోంది.

# అలాంటి బిల్డప్‌లు ఇవ్వలేను



సమంత ఈ మధ్య సోషల్ మీడియాలో బాగా యాక్టివ్‌గా ఉంది. అవకాశం వచ్చినప్పుడల్లా వ్యక్తిగతం, ఆరోగ్యానికి సంబంధించిన పలు విషయాల్ని నెటిజన్లతో పంచుకుంటోంది. ఐతే, తాజాగా జరిగిన 'ఓ మీడియా ప్రపంచ సదస్సు 2025' కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. కొన్ని ఆసక్తికర సంగతులు చెప్పుకొచ్చింది. 'సినిమా ఇండస్ట్రీలో నా జర్నీలో ఏ చిన్న విషయాన్ని మీరు గమనించినా.. అన్ని ప్రజల సమక్షంలో బహిరంగంగానే జరిగాయి. అది నా పర్సనల్ లైఫ్‌లో విడిపోవడం అయినా, చివరకు నా అనారోగ్యం అయినా.. ఇలా, నేను ఎదుర్కొన్న అన్ని విషయాల గురించి అందరికీ తెలుసు. ఆ సమయంలో నాపై ఎన్నో విమర్శలు వచ్చాయి' అని సమంత చెప్పుకొచ్చింది. "ఎన్ని విమర్శలు వచ్చినప్పటికీ నేను నా నిజమైన జీవితాన్ని పంచుకోవడానికి భయపడలేదు. నేనేమీ పరిపూర్ణురాలిని కాదు. నేను తప్పులు చేయవచ్చు. నేనూ తడబడవచ్చు. కానీ ప్రస్తుతం మెరుగ్గా ఉండటానికి ప్రయత్నిస్తున్నాను. లైఫ్‌లో ప్రతీది చక్కదిద్దుకున్నట్టుగా.. పరిపూర్ణంగా ఉన్నట్టుగా బిల్డప్ ఇవ్వడం నాకు నచ్చదు. గుర్తింపు అనేది ఒక అంతిమ గమ్యస్థానం కాదు. అది నిరంతరం కొనసాగే ప్రక్రియ మాత్రమే" అంటూ సమంత కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ఇంకోసరి చేయను, చేయలేను

తన కెరీర్లో సవాలు విసిరిన పాత్ర 'అవన్-ఇవన్' (తెలుగు టైటిల్ వాడు-వీడు) అని, ఎన్ని రూ.కోట్లు ఆఫర్ చేసినా అలాంటి పాత్రలో మళ్లీ నటించే ప్రసక్తే లేదని విశాల్ అన్నారు. ఆ రోల్ కోసం శారీరకంగా, మానసికంగా ఎంతో శ్రమపడ్డానని తెలిపారు. బాలా తెరకెక్కించిన ఆ సినిమాలో ఆర్య మరో హీరో. 2011లో విడుదలైంది. 'యువర్స్ ఫ్రాంక్లీ విశాల్ పాడ్‌కాస్ట్‌లో విశాల్ మాట్లాడారు. పలు సినిమా విశేషాలు పంచుకున్న ఆయన.. అవార్డులపై నమ్మకం లేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. "జాతీయ పురస్కారాలు సహా నేను అవార్డులను నమ్మను. జ్యూరీగా ఉండే ఏడెనిమిది మంది బెస్ట్ యాక్టర్, బెస్ట్ మూవీని ఎలా డిసైడ్ చేస్తారు? ఓ సర్వే నిర్వహించి ప్రేక్షకుల అభిప్రాయాలు సేకరించాలి. అలా చేయడం ముఖ్యం. నాకు అవార్డు రాలేదనే ఉద్దేశంతో ఇదంతా చెప్పడం లేదు. ఒకవేళ నాకు ఏదైనా అవార్డు వచ్చినా దాన్ని డస్ట్‌బిన్‌లో వేస్తా. అది బంగారంతో తయారు చేయించిందైతే.. దాన్ని అమ్మేసి, వచ్చిన డబ్బును ఛారిటీకి విరాళమిస్తా" అని పేర్కొన్నారు. సినిమాల్లో ఎంత కష్టమైన స్టంట్స్ అయినా చేస్తానని, డూప్ చేయించడం తనకు ఇష్టం ఉండదని తెలిపారు. యాక్షన్ చిత్రీకరించే క్రమంలో గాయాలు కాగా ఇప్పటి వరకూ తనకు 119 కుట్లు పడ్డాయని తెలిపారు. 'మకుటం', 'తుప్పరివాలన్ 2' చిత్రాలతో బిజీగా ఉన్న విశాల్.. సుందర్ సి దర్శకత్వంలో త్వరలోనే ఓ సినిమా చేయనున్నారని సమాచారం.

